6 P
2797
TE

NATIONAL ARCHIVES OF INDIA

राष्ट्रीय अभिलेखागार पुस्तकालय
NATIONAL ARCHIVES LIBRARY
भारत सरकार
Government of India
नई दिल्ली
New Delhi

1597/1971

आह्वानांक Call No.

अवाप्ति सं० Acc. No. 2797

Telugu

2797

'Swarajya Maha Sabha'
by Damaraju Pundarikhashudu.
Swarajya Sapara Nilayam,
Gandhi Pet,
Guntur, 1928.

4 Annas.

NATIONAL ARCHIVES OF INDIA

P.P.
1879
61
H.C.

John Nolan.

Papers relating to the case of John Nolan.

NATIONAL ARCHIVES OF INDIA

Swarajya Mahasbha

Swaraj[illegible] Mahasabha

or "The Ahmedabad Congress".

2

38

RECORD[illegible] 24.2[illegible]

2791

43

NATIONAL ARCHIVES OF INDIA

235
323-6

స్వరాజ్యసోపానపంక్తి ౬.

దామరాజు పుండరీకాక్షుడు స్వరాజ్య సోపాననిలయం, గుంటూరు.

గ్రంథకర్త
దామరాజు పుండరీకాక్షుడు,
గుంటూరు.

వెల 0—4—0

NATIONAL ARCHIVES LIBRARY
No 2797
Date 3.3.72
GOVT. OF INDIA

# మా పోషకులు.

—। అభినవ పోషకులు ।—

శ్రీయుత కొండ వెంకటప్పయ్యపంతులుగారు.

.. టంగుటూరి ప్రకాశం పంతులుగారు.

.. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు.

—। పోషకులు ।—

.. అయ్యదేవర కాళేశ్వరరావుగారు, బెజవాడ.

.. దాసు మధుసూదనరావుగారు, బెజవాడ.

.. చల్లపల్లి రంగయ్యపంతులుగారు, రాజమండ్రి.

.. బులుసు సాంబమూర్తిగారు, కాకినాడ.

.. కొమ్ముల సుబ్బారాయుడుగారు, పెదపట్నం.

.. ఇ. లక్కరాజుగారు, విశాఖపట్నం.

.. పట్నం వెంకటసుబ్బారాయుడుగారు, కొరుటూరు, నెల్లూరుజిల్లా

.. సి. వి. రంగంశెట్టిగారు, నారాయణవరం, చిత్తూరుజిల్లా

.. వి. సుదర్శననాయుడుగారు, పూమాంగాడు, చిత్తూరుజిల్లా

.. శిరిగుప్ప నారాయణప్పగారు, బండమీదపల్లె, అనంతపురం

.. చింతమనేని భావయ్యగారు, గుంటూరు.

.. అంచె శివయ్యగారు, గుంటూరు.

.. ఉన్నవ లక్ష్మీనారాయణగారు, గుంటూరు.

.. ఎరికలపూడి రామచంద్రరావుగారు, ఎరికలపూ

.. పరుచూరి చినబసవయ్యగారు, వడ్లమూడి.

.. శ్రీవెంకటేశ్వర పుస్తకభాండాగారము, నందిమంగళ

.. జి. మంగిరెడ్డి, పద్దిరెడ్డిగార్లు, రంగూన్.

.. గోనుగుంట్ల వెంకటసుబ్రహ్మణ్యంగారు, మదరాస్

2797

# హైదరాబాదు అక్రమములు

## ఆంధ్రులున్ను సత్యాగ్రహమున్ను

అబ్బా! తండ్రీ, మహమ్మదీయుల పరిపాలన 20 వ శతాబ్దమునందే యింత నిర్బంధముగ
మన్నదే! ఎట్లు సహించుట? ఎట్లు కడతేరుట? హైదరాబాదునందు హిందువులు నూటికి 89 మంది
యుండియు, నూటికి పదిమందిగల మహమ్మదీయులుచేయు అక్రమములు అధికమగుచున్నవే;
నైజాముగారు తోడై వారి కార్యముల నిర్విఘ్నముగ కొనసాగించుచున్నారే? దైవ సంకల్పమా యిది?
కాదు. దురాగ్రహము మతాభిలాష.

హిందువులకు దొరతనపు పనులలో తావులేదు. హిందూబాలురకు పాఠశాలలు లేవు. జన
సంఖ్యలో 3 వ వంతు ఆంధ్రులే నిండియుండియు ఆంధ్రులకు ఆంధ్ర పాఠశాలలు లేవు. నెలకొల్పు
వారికిన్ని శిక్ష కలుగుచున్నది. తెనుగునకే ఆదరము మిక్కిలి తక్కువ. అరాబిక్, పర్షియా భాషలకు
ప్రాముఖ్యమధికము. మహమ్మదీయుల పాఠశాలలు అధికములు. మతవిషయంగా హిందువులు హోమము
చేయరాదు. గుడిలోనో పెండ్లిలోనో మేళము వాయించరాదు. గుర్తు లేక యిండ్లు కట్టరాదు. మరామత్తు
చేయరాదు. ప్రసంగములు చేయరాదు. విషయముల ఎత్తి, నలుగురు చేరి యిండ్లయందుకూడ మాట్లాడ
రాదు. వీటికి దొరతనము వారి అనుమతి పొందవలయును. అనుమతియో దొరకుట దుర్లభము. నాయకు
లేర్పడి విషయముల నడిగిన శిక్ష ప్రారంభమగుచున్నది. దుర్మరణము సంభవించుచున్నది. హిందూ
స్త్రీలు బిడ్డలు కొనిపోబడుచున్నారు. హింసింపబడుచున్నారు. కొళ్ళగొట్టబడుచున్నారు. ఇట్లు చేయుట
అక్రమము. వీటిని ఎదిరించవలసినది మన కర్తవ్యము అను పల్కువారందరు ముస్లిముల విరో
ధులు. ఇస్లాము మత విరోధులు అని నడివీధియందే పోలీసు ఉద్యోగియుల ముందే దుర్మరణమునకు
పాలు జేయుచున్నారు. దొరతనమే ప్రతి గ్రామమందు మతముల మార్పు సంఘముల నెలకొల్పి హిందు
వులను మహమ్మదీయులుగా చేయుచున్నారు. హిందువులను, వారి దేవతలను మతములను దూషించుట
వారికి సర్వసాధారణ కార్యమయిపోయినది. వారికి తగిన సమాధాన మొసగినవారికి క్రూరమరణములు
కలిగినవి. పోలీసు ఇలాకాయంతయు మహమ్మదీయులే నిండియున్నారు. కాబట్టి ఏ చర్యయు తీసు
కొనుటలేదు. తురకలు 200 లేక 300 మంది కత్తులు తుపాకులు చేతబూని చిన్నగ్రామములలో ప్రవే
ముఖ్యనాయకుల చంపుచున్నారు. ఈ విషయములు జరుగక ముందే హిందువులు పోలీసులకు
... పోలీసు ఉద్యోగియైన అచ్చోటికి రాక ఫిర్యాదుచేయు వారినే శిక్షించుచున్నారు. హిందు
నాశనము చేసిన భయపడి తురకలగుదరని వారి యభిప్రాయము హిందువులకు
లేనందు... ...గసమస్య తాండవమాడుచున్నది. ఇట్టి జనులనుండి నిర్బంధ
కలిపాలకును, ముల్లాలకును ముస్లిముల పా...

వాటి మరామత్తులకును అరేబియాలోని మసీదులకును లక్షలకొలది. కోట్లకొలది రూప్యముల దొరతనమువారు విరాళమొసగుట చూడ ఎవరికి మనసు నెమ్మది గలుగును. హిందువులను తిట్టి వారి మతముల హేళనముచేయు ముస్లిముల సంఘములకు విరాళమొసగుచున్నారు. వాటిని ఆదరించుచున్నారు. అనేక విషమ ప్రచారకుల నెలకొల్పి హిందువుల అవమాన పరచుచున్నారు. హిందువుల పత్రికలు హైదరాబాదులోనికి రానీయక చేయుచు బదులు తురక పత్రికల రానిచ్చుచున్నారు. ఇట్టి క్రూర రాజ్యమునందు అర్యసమాజములు నూరు ఉన్నవనిన అవి చెప్పనలవికాని కష్టముల ననుభవించు చున్నవని చెప్పకయే చదువరులు ఊహింతురుగాక!

అనేక అర్యసమాజకార్యదర్శులు. ముఖ్యపురుషులు వీధులయందే చంపబడిరి. కొందరు ఇండ్లయందు చంపబడిరి. నిందలుమోపబడి ఐదువందల సమాజీయులు కారాగృహశిక్ష ననుభవించు చున్నారు. ఇకను యెనిమిదివందల ఉత్తమ ఆర్యులపై నిందలుమోపి కేసులు జరిపించుచున్నారు. ముఖ్య వక్కీళ్ల రాజ్యమునందు ప్రవేశింపనీయుటలేదు. అర్గురు గొప్పమనుష్యుల చంపిరి. కాని ఒక్క మహమ్మదీయునైన యిందుకొఱకై శిక్షించలేదు. గుల్బర్గ అనుచోట యిరువురు మహమ్మదీయులు మరణించినమాత్రాన యిరువది గొప్ప మనుష్యులపై నేరముమోపి కఠినశిక్ష విధించినారు.

పోయిన డిసెంబరు నెల 27 వ తేదీయందు హిందూమహాసభయందును, ఆర్య కాంగ్రెసునందును యీ నైజాము చర్యలను ఖండించి హిందూ ధర్మముల కాపాడుకొనవలసినదని తీర్మానించిరి. నారాయణస్వామీగారిని డిక్టేటరుగా నియమించిరి. ఆయన 25 వేల ఆర్యసమాజీయులతో మొట్టమొదట సత్యాగ్రహమును ప్రారంభించును. మహారాష్ట్రులు ఆంధ్రులు వేలకొలదిగా వాలంటీర్లుగా చేరియున్నారు. మహాశయులు మూంజి. గాంధి. సవర్కారు భాయి పరమానంద మున్నగువారు వీరిని ఆశీర్వదించియున్నారు. చెన్నపట్టణమందుండు ఆంధ్రులు, ఆర్య సమాజీయులు, సనాతన ధర్మాత్ములు అందఱు హైదరాబాదు దినమును కొనియాడవలసినది కర్తవ్యమైయున్నది. ఎవరు యెట్లుపోయిన నాకేమి అని చెప్పుచుండినందున కలిగిన ప్రమాదమిదియేయని యిపుడైన తెలుసుకొనిలెండు, నిదురించకుడు. మానవసేవయే మాతృసేవ. మతసేవయే ముఖ్యమని తెలుసుకొనుకాలము దరికివచ్చియున్నది. హైదరాబాదు దినమును చెన్నపట్టణమున ఆర్యసమాజము కొనియాడును. అందఱుపాల్గొన ప్రార్థితులు.

ఇట్లు,

ఆర్య స మా జ ము,

చెన్నపట్టణము.

...g Works, Madras.

2791 179 Swarajya Mahasabha

స్వరాజ్యసోపానప్రచురము 6.

ప్రథమ ప్రతినిధి మహాసభ.

అను

# స్వరాజ్యమహాసభ.

(అహమ్మదాబాద్ కాంగ్రెస్.)

ఇందు అహమ్మదాబాదు చరిత్రయు, ఖాదీనగర్ కాంగ్రెసుమందిర వర్ణనములును, కాంగ్రెసుమహాసభా కార్యక్రమమును, ముసల్మానుసంఘసభ మున్నగు నితరసభలను వర్ణింపబడినవి. నిర్బంధింపబడిన నాయకులపై చక్కని పద్యములును, దాసుగారి యుపన్యాస గీతములును, ప్రభుత్వమునకు హెచ్చరికయుగూడ గలవు.

గ్రంథకర్త.

దామరాజు పుండరీకాక్షుడు,

గుంటూరు.

ఆర్యవైశ్య ముద్రాక్షరశాల, గుంటూరు.

కాపీరైటు]

[వెల 0—4—0

NATIONAL ARCHIVES OF INDIA

# తొలిపలుకు.

పాఠకమహాశయులకు వందనములు.

అయ్యా,

మా ఆరవప్రచుర మింత యాలశ్యముగా వెలువడినందుకు క్షమింపవలయును. లోపముమాత్రము మాదిగాక ప్రభుత్వమువారిదే. వారు వరుసగా ముద్రణాలయములవారి కాళ్ళుచేతు లంటగట్టుచున్నారు. అందుచేత మాపుస్తకములకు సరిగా ముద్రణాభాగ్యము లభించుటలేదు. మాచందాదారులు ముఖ్యముగా మమ్ము క్షమింపవలయును. ఈయాలస్యమునకు పరిహారముగా సభ్యులకొక గ్రంథముచితముగా ప్రసాదింపగలను. మొత్తముమీద 12 గ్రంథములు వారికి పంపితీరెదను.

నాకు స్వయముగా మహాసభను జూచుభాగ్యము లభించుటచే నాయనుభవమును పాఠకుల కెరుకపరచదలచి యీచిన్నిపొత్తము రచించితి. ఉత్తరంజనుడు మహాసభలో నీయదలచిన యుపన్యాసములోని విషయములను పద్యములరూపమున వ్రాయగల్గితిని. నాయకులపై కొన్నిపద్యములనుగూడ వ్రాసితిని. ఈపొత్తమునందలి లోపములను క్షమింతురు గాక.

“సంస్కారిణి”అను సంఘసమస్య నాటకమును, “సత్యాగ్రహావిజయ”మను చౌచౌ నాటకమును, “స్వాతంత్ర్యదీపిక”అను నవలయు, “స్వరాజ్యసాధన”అను నాటకమును త్వరలోనే వెలువడును. “సంస్కారిణి” యీమాసాంతమునకే వచ్చును. మాగ్రంథపంక్తి యాంధ్రమహాశయుల యాదరణకు చేయి జాపుచున్నది.

ఇట్లు విన్నవించు,

గ్రంథకర్త.

సీ॥ రోజురోజుకు వందలును వేలు స్వచ్ఛంద
సేవకుల్ చెరసాలఁ జేరుచుండ
స్త్రీరత్నములు దేశసేవకై గృహముల
విడనాడి జైలుకు వెడలుచుండ
విద్యార్థులందరు వేడ్కతో శాంతి సై
న్యముఁ జేరి ఖైదుకు నడుచుచుండ
సహజవిక్రమశూరశాలులౌ వంగదే
శజులు సిక్కులుగూడ శాంతమూన
గీ॥ దాసు, లజపతి, నెహరూ ప్రధాననాయ
కాగ్రగణ్యులె కారాగృహములు జేర,
భరతజనులార, మీరింక బ్రతికియుండి
చూచుచుందురే? మర్యాదగాచుకొనరె?॥

సీ॥ ఆనాటిపాండవులీనాటి యసహాయ
వాదులై యిడుమల బడుచునుండ
ఆనాటిపాంచాలి యీనాటి పాంచాల
మగుచు పరాభవమందియుండ
దుష్టదుశ్శాసన దుర్యోధనులు నేటి
డయ్యరోడ్వ్యయరులై కయ్యమూన
విదురుడై యాండ్రూసు, భీష్ముడై మాలవ్య,
రీడింగు కర్ణుడై నేడు వెలయ
గీ॥ కృష్ణుడై గాంధిసారథ్య మిపుడు జరుప
భారతము శాంతియుద్ధనిర్వహణమునకు
గడగి, తుది రాయబారంబు నడుపుచుండె
ధరణికెంకొక భరతయుద్ధంబుదోలగు
రాజ్యమిప్పటికైన మేల్కాంచవలదె॥

# శ్రీ చిత్తరంజనుని ప్రబోధము.

మ॥ తమత్యాగంబభివృద్ధియౌకొలది స్వాతంత్ర్యంబు హెచ్చెచ్చు, స్వరా
జ్యము శీఘ్రంబుగవచ్చునంచు, మదినుత్సాహంబు పొర్లంగ, ధై
ర్యమునన్ శాంతమనస్కులై యిపుడు కారాగారముల్ జొచ్చి దే
శమునకై కష్టములోర్చుధీరుల ముఖాబ్జంబుల్ విలోకించుడీ॥

మ॥ (ఘన) మనసంగ్రామమునందు తుట్టతుదిరంగంబిప్డుడే తెంచె, నిం
కను పోరాటముఁజొచ్చి మాతృభువి పక్షంబుంటినా, లేదొకో,
యని యొక్కొక్కరు ప్రశ్న వేసికొని, దీర్ఘాలోచనల్ మాని వెం
టనెరండీ, మనశాంతిసేనఁ కలయుంగా భారతీయప్రజల్॥

సీ॥ ఊరకే, యాలీసహోదరుల్ తమప్రాణ
ములతెగించిరె జన్మభూమికొరకు
ఊరకే, నేడు నెహ్రూ మహాభోగి స్వా
ఖ్యములరోసియు జైలుకరిగినాడె ?
ఊరకనే, లజ్పతిరాయధీరుండు
చెరలో నివాస మేర్పరుచుకొనెనె ?
ఊరకే, యెందరో యుత్సాహభరితులౌ
స్వచ్ఛందసేవకుల్ సాగినారె ?

గీ॥ వారియాశలన్నిటిని మీపైననిలిపి
మాతృభూమికే యాత్మసమర్పణంబె
యుచితమనిదోచి చెరసాల కురికినారు
జయముచేకూరు, జనులార సాగిరండు॥

# నిర్బంధింపబడీన నాయకులు

ప్రథమ ప్రతినిధిమహాసభ కెన్నుకొనబడిన
యధ్యక్షుడు చిత్తరంజనదాస్.

---

చ॥ నెలకొక లక్షలోసగము నెమ్మిగణించుచు మేటి న్యాయవా
దులకును న్యాయవాదివయి దొడ్డయశంబుగణించి భారతీ
యులకయి సర్వమున్ విడిచి యోపికతో శ్రమజేసిజేసి నే
డలసినయట్లు జైలునకు హాయిగబోతివె చిత్తరంజనా॥

శా॥ నీయధ్యక్షుతక్రింద గాంధిఋషి సాన్నిధ్యంబునన్ గూడి మే
మీయేడాది స్వతంత్రరాజ్యమును స్థాపింపంగనూహించి యెం
తోయాశన్ గొనియున్న మమ్మువిడి నీవొక్కండవేబోతివా
హాయిన్ జైలునఁగూర్చొనంగ మహనీయా చిత్తరంజన్ ప్రభూ॥

సీ॥ వంగదేశమున నీప్రఖ్యాతి వెదజల్లి
దుష్టరాజ్యముపైకి దూకినావు
చిచ్చురపిడుగువై చెచ్చరదేశమం
తట నీమహాశక్తినాటినావు
యేడాదిలోనె "నీకెనయేరురా" యన
మించుశక్తిని విజృంభించినావు
అఖిలభారత సభాధ్యక్షకస్థానంబు
నవవిలగా గెల్పునందినావు

ధీర! నీయుపన్యాస వాగామృతమున
చిత్తములనెల్ల రంజింపఁజేసినావు
చిత్తరంజనదాస సత్సేఖరుండ
దేశబంధూ, యిదే, నమస్తేనమస్తు॥

## లాలా లజపతి రాయ్

మ॥ మరలన్ జొచ్చితివిల్లు వత్సరములిన్మూర్మడ్కిన్ బ్రవాసంబునన్
జరుగన్ బుచ్చియు, వచ్చియింక నొకవర్షంబైనదో లేదొ, నే
డరుదెంచెన్ చెరసాలశిక్ష, మహనీయా లజ్పతీధీర, యిం
దరు హింధూభువినందనుల్ గలుగవ్యర్థంబౌనె నీకష్టముల్॥

ఉ॥ అంతటి నోమునోచుకొనినప్డు స్వరాజ్యముగల్గనేని నీ
యంతటివాడు మాకుగలడంచును నిన్నొకచక్రవర్తిగా
వింతుమటంచు నాశగొని వేడ్క దినంబుల లెక్కబెట్టుచు
న్నంతనె నీకుగల్గెను మహాపద లజ్పతిరాయధీర, కా
సంతయు లెక్కబెట్టకుము హైందవులందరు నూరకుందురే॥

## నెహ్రూ

ఉ॥ రాచరికంపుభోగముల రమ్యతరంబుగ సౌఖ్యమొందుచున్
నీచపుశ్వేతదాస్యబంధముల నీవుసహింపక దేశమాతకై
నీచిరకాలసౌఖ్యముల నీటనుగల్పిన త్యాగమూర్తి వౌ
రా, చెరసాలకేగితె స్వరాజ్యముగోరుచు నెహ్రుధీమణీ॥

## ఆలీ సోదరులు.

చ॥ జననిసుగర్భమందు నరజన్మముదాల్చినదాది ధీరులీ
మన పులిపిల్లలిర్వురు శ్రమింపడుచుండి స్వరాజ్యభాగ్యమున్
గనుగొనగా తపించుచు సుఖంబులకోసి వెతల్ భరించి, చా
వునకు తెగించి జైలునకుబోయిన సోదరులన్ దలంచుడీ॥

శా॥ ఏసుల్తానులొ, యేనబాబులొ, మరే యే రాజసింహంబులో
యై, సత్సీమలలోజనించుటకు మారయ్యో! యిటుల్ దీనులై
యాసన్యాసిదినాల బానిసలుగా హిందూభువిన్ బుట్టియున్
రోసావేశముబట్టబాలకిటు జైలున్ జేరిరా లీపులుల్॥

# హెచ్చరిక

సీ॥ ఆలీద్వయంబును జైలులో బెట్టుచో
నాలీద్వయంబులు వేలబుట్టు
గాంధిమహాత్మునే ఖైదులోపలనుంచ
జగమెల్ల గాంధులై సాగగలదు
స్వాతంత్రవాంఛనే చావగొట్టగ నెంచ
స్వాతంత్రవాహినుల్ పారగలవు
నోరు చేతులుగట్టి వారింప మాభూమి
రాళ్ళురప్పలుగూడ నోళ్ళువిప్పు

గీ॥ ఎందుకీపెద్దరాద్ధాంత మెందుకిట్లు
పెనుగులాడుట యీకానిపనులకొరకు
నెప్పటికినైన మీకదితప్పబోదు
మాస్వరాజ్యంబు మాకిచ్చి, మనముమనము
సరిసమానమాటయె క్షేమకరముభువికి॥

సీ॥ కోరుకొండుధనంబు పారవేయగలార
మేడాదికన్నికోట్లిత్తుమనుచు
యాచించుకొనుడు మీకౌసరంబగు నెట్టి
సాయమే నొసగ వెన్డియుమిపుడు
కావలెననుడు మీకడుపారమాతోటి
హాటెంత కూటికిలోటు లేదు
మాదేశముననిల్చి మీదువర్తకమును
సాగించుకొనుడు మీశక్తికొలది

గీ॥ ఇట్టివెన్నైనమాకు లెక్కేమిలేదు
గాని మాపైన నధికారమూని మమ్ము

NATIONAL ARCHIVES OF INDIA

బానిసలమీఁడ్కి- పరిగణింపంగ మేము
సైపగాలేము. భారతజాతిమాది

సీ॥ వారితో వీరితో వైరంబులనుమాని
రాజీపడిన యంతలాభ మేమి?
జగమంతటను శాంతిస్థాపింతుమనుచు "వా
షింగుటన్ "సభలెన్ని జేయనేమి?
స్వల్పదేశముల రక్షణకేముగలమంచు
నతిప్రగల్భములెన్ని యాడనేమి?
ఆయుధప్రాబల్యమాపగా నియమముల్
సలిపినమాత్రాన ఫలితమేమి?

గీ॥ శూర! భూలోకస్వర్గమా భారతమున
కడుపుమండించి ప్రజల నుగ్గాడుచుంట
దాచిపెట్టిన యెన్నాళ్ళుదాగగలదు?
నిజముగా మీరు శాంతమేనిలుపనెంచ
మాదురాజ్యంబు మాకిచ్చిమనుటెసాక్షి॥

మ॥ అల శ్రీకృష్ణుని రాయబారము వృథాయై ఘోరసంగ్రామమీ
యిలలో భారతయుద్ధమై జరగదే, యిప్పట్లమాలవ్య ప
ల్కులనాలించి ప్రభుత్వమీభరత సంక్షోభంబు మాన్పించుచో
దొలగున్ భారతయుద్ధమింకొకటి, యొందున్ శాంతిచేకూరుచున్॥

ఉ॥ భారతదేశమందు మతభక్తికి మించినశక్తియున్నచో
నారయ స్త్రీపతివ్రతయె యట్టి మహత్తరమైనశక్తి, మా
స్త్రీరతనాలపై చిలిపిచేష్టలుచేయు, బలాఢ్యులైనయున్
వారల తాతలైన క్షణభంగురమంచు త్రిశుద్ధినమ్ముడీ॥

---

ఆర్యవైశ్య ముద్రాక్షరశాల, గుంటూరు.

# అహమ్మదాబాదు కాంగ్రెసు.

ప్రథమ ప్రతినిధి మహాసభ.

## ప్రత్యేక ప్రాముఖ్యత.

శ్రీమహాత్మా గాంధిగారి స్వస్థలంబగు నహమ్మదాబాదు నగరంబున 36 వ దేశీయమహాసభ శ్రీచిత్తరంజన దాసుగారి యధ్యక్షత క్రింద జరుగునని చాలరోజులనుండి దేశీయు లువ్విళ్లూరుచుండిరని మనమెరిగిన విషయమే. గడచిన 35 మహాసభలకన్న యీసభ యనేక విషయములలో ప్రాముఖ్యమని జనులందరు నమ్మియుండిరి. అందుకు కారణములు,——

1. గాంధిమహాత్మునిచే నియమింపబడిన స్వరాజ్య సంవత్సర గడవునకు సరిగా చివరరోజులలో యీమహాసభ తటస్థించుటచే, నందు ఏదో యొకవిధమున స్వరాజ్య సంస్థాపన జరుగునను నమ్మక మొకటి ప్రజలలో గట్టిగా నాటుకొనియుండెను. సంపూర్ణ ప్రజాప్రభుత్వ ప్రకటనము (Declaration of Indian Republic) గావింపబడునను యూహాగూడ గలదు.

2. ఇదివరకు కాంగ్రెసు సభకు ప్రేక్షకులు వేలకు వేలు తమ యిష్టానుసారముగ గుమిగూడుచుండిరి. గతసంవత్సర నాగపు

రమహాసభలో నిర్ణయించిన ప్రకారము ఈసంవత్సరసభకు జనసంఖ్యప్రకారము ప్రజలచే నెన్నుకొనబడు నిజమైన ప్రతినిధులు మాత్రమే రానర్హులు. కాంగ్రెసునిబంధనల ననుసరించి సభకు రానర్హులగు ప్రతినిధులసంఖ్య 6000 మాత్రమే. లక్షకు ఇద్దరుచొప్పున మన దేశమునగల 3000 లక్షల జనుల తరఫునను యీ 6000 మందియు ప్రతినిధులు. అందువలన ప్రజాభిప్రాయ మీమహాసభయందు విరివిగా స్థిరపడుట కవకాశము గలదు. ఈకారణముచే దేశీయమహాసభ యీసంవత్సరము ఇంగ్లీషు పార్లమెంటు స్వరూపమును దాల్చుచున్నది.

3 మరియు నీమహాసభ మహాత్ముని సొంత అజమాయిషి క్రింద జరుపబడునుగాన దుర్వ్యయమున కెడము లేక సభనేర్పడుచుట కడుభారమను భీతిని పోగొట్టునట్లు చాలసులభముగా నిర్వహింపబడి యితరులకు మార్గదర్శకముగా నుండునని జనులు దలచుచుండిరి.

ఈపైకారణములకుతోడు సభయింకను కొలదిరోజులలో జరుగుననగా ప్రభుత్వమువారు కలకత్తా పంజాబు మున్నగు ప్రదేశములలో భయంకరనిర్బంధ విధానమును సాగించి లాలా లజపతిరాయి మోతేలాల్ నెహ్రూ మున్నగ ప్రఖ్యాత నాయకులను బంధించుటచే ప్రజలలో కాంగ్రెసుసభకు పోవలెనను దీక్షయు నుత్సాహమును ప్రబలెను. ఇంతలో ప్రజలందరిచే మిక్కిలి సంబరముతో నెన్నుకొనబడి మొట్టమొదటి హిందూదేశ పార్లమెంటున కధ్యక్షుడైన శ్రీచిత్తరంజనుని నిర్బంధించి, యాతని సోదరీ సతీతిలకముల నవమానించిరను వార్త ఆసేతు హిమాచలపర్యంతంబును కార్చిచ్చువలె పెచ్చుపెరిగి

భారతీయుల రోషాగ్నిని ప్రజ్వలింపజేసి,, ప్రభుత్వమువారు మహాసభను జరుగకుండా జేయుటకెట్టి కఠినచర్యలకు గడంగినను తాము ప్రాణములనైనను ధారవోసి సభనుజరిపి తీరెద' మను దృఢవిశ్వాసమును ప్రజలలో విజృభింపజేసెను. ప్రభుత్వమువారు సభను గలియనీయకుండ అగ్నివర్షమును గురిపించినను ప్రాణములున్నంతవరకు సభాభవమునందు నిలువబడి స్వరాజ్యప్రకటనను గావింప నుద్యుక్తులై ప్రజలెల్ల నుత్సాహముతో నుప్పొంగు చుండిరి. దీనికితోడు గాంధిమహాత్ముడు ప్రతినిధులందరు తప్పక సభకు హాజరు గావలెనని వేనోళ్ల చాటెను. ఈకారణము లన్నిటిచేతను చాలమంది ప్రతినిధులును ఎట్లయిఁనను సభలోనికి ప్రవేశము దొరుకునేమో ప్రయత్నింతమని యాశబెట్టుకొని బయలుదేరిన అనేకవేల ప్రేక్షకులును, రు 25 లు మొదలు రు 200 లవరకు ధనమిచ్చి టిక్కెట్లుకొనిన ప్రేక్షకులును సంపూర్తిగా సభకు సాగిరి.

### సభకు ప్రయాణము.

అసలు మహాసభ 27 డిసెంబరు తేదీని జరుగవలసియుండెను. ఆవారమునందే అఖిలభారత దేశి[illegible]పసంఘ సమావేశమును, అఖిల భారత మహమ్మదీయ సమ్మేళనమహాసభయు, ఖిలాఫతు మహాసభయు దేశీయ మహాసభకు విషయ నిర్ధారణసభయు మొదలయిన వి జరుగవలశియుండెను. కనుక వివిధ దేశములనుండి మహాజనులు 20వ. తారీఖునకు ముందే పయనమైరి. ఏ ప్రాంతములనుండి బయలుదేరు ధూమశకటములును (రైళ్ళు) కాంగ్రెసుప్రయాణీకులచే క్రిక్కిరిచి యుండెను. ప్రతిరైలుపెట్టెలోను సగ

ముకన్న యెక్కువమంది కాంగ్రెసుప్రయాణీకులే అనేకులు కుటుంబ యాత్రగా స్త్రీ శిశువులతోగూడ బయలు దేరిరి. అహమ్మదాబాదు చేరువరకును రైళ్ళన్నియు దేశీయకీర్తనలతోడను, గాంధిమహాత్ముని జేశబ్దములతోడను ప్రతిధ్వనించుచు పరుగులిడుచుండెను. రైలు మార్గము పొడుగునను ప్రజలు బారులుగట్టి కాంగ్రెసుప్రయాణీకుల కుత్సాహము గలిగించుటకు జేశబ్దములు మిన్నుముట్టునట్లు గావించుచుండిరి. ఇట్లు వివిధప్రాంతములనుండి అనగా యిటుమద్రాసు ఆంధ్రరాష్ట్రములనుండియు, అటు ఢిల్లీ పంజాబుప్రాంతములనుండియు, మఱియొకవైపు వంగదేశమునుండి వేరొకవైపు గుజరాట్, సింధు, బొంబయి ప్రాంతములనుండియు, ధూమశకటములుస్వరాజ్య బావుటాల నాకసమున వీచుచు, గాంధిభజనలంబరమున ప్రతిధ్వనించుచుండ ప్రాచీనమహోన్నత నగరంబగు నహమ్మదాబాదునందు విసుకులేక నొకటివెంట నొకటి చివ్వుచివ్వున పరుగిడి దూకుచుండెను.

## ఆహ్వానము.

ఇక కాంగ్రెసు యాత్రికుల కాహ్వానము వర్ణింపనలవిగాదు. అహమ్మదాబాదు గుజరాతు ప్రాంతముల నున్నది. గాంధిమహాత్ముడు గుజరాతు దేశస్థుడే. అచ్చటి ప్రజలందరును గాంధులే యని చెప్పుట కేమాత్రమును సందియము లేదు. వారి సహనము, వారి యౌదార్యము, వారియణుకువ, వారి మర్యాద, వారి సద్బుద్ధియు వర్ణనాతీతములు. అట్టియెడ అహమ్మదాబాదునందు ప్రయాణీకుల కాతిథ్యమునందు లోటేమి గలుగును? రైలుదిగునప్పటికి తెల్లని

ఖాదీదుస్తులను, గాంధీటోపీలను ధరించిన స్వచ్ఛంద సేవకులు తయారుగానుండిరి. రైలు దిగినవారు దిగినట్లు తమతమ సామానులను వారి యాధీనముచేసి తాము యథేచ్ఛగామోటారుబండ్లనెక్కి "ఖాదీ నగర్" అనబడు కాంగ్రెసు ప్రదేశమున కరిగిరి.

## ఖా దీ న గ ర్.

ఈనామమునందెంత యర్థమున్నదో యంతయు నాప్రదేశమున చూడనగును. ఈఖాదీనగరము సుమారు 2, 3 మైళ్ళ విస్తీర్ణము గలిగియుండును. ఇంతవిస్తీర్ణమునందును స్వచ్ఛమైన రాట్నపునూలుతో తయారుచేయబడిన ఖాదీగుడ్డతప్ప వేరొకటి కనుపించదు. కాంగ్రెసు భవనమంతయు ఖాదీగుడ్డతో నిర్మింపబడినది. హిందూ మహమ్మదీయుల కేర్పరుచబడిన వసతిగృహములన్నియు ఖాదీగుడ్డతో గట్టబడినవి. పాకలు, పందిళ్ళు వేయేల సమస్తమును ఖాదీనగరులో ఖాదీగుడ్డచే తయారుచేయబడినది. ఇంకను, ఈనగరును గురించి విస్తరించివ్రాయుటకు పూర్వము అహమ్మదాబాదు పట్టణమును గురించి యించుక ముచ్చటించవలయును.

## అహమ్మదాబాదు.

ఇయ్యది చాలప్రాచీననగరము. ఈ నగరము మహమ్మదీయులకాలములో చాల ప్రాముఖ్యత వహించినట్లు గనుపించుచున్నది. ఈనగరముచుట్టును పెద్ద కోటగోడలు కట్టబడియుండుటచే నిదియొక పెద్ద ఖిల్లాయని చెప్పనగును. నగరము చాల విస్తీర్ణమైనది. నగరము సాబర్మతీనది నానుకొనియున్నది. నగరమునందెచ్చటజూచినను ప్రాచీన ప్రాముఖ్యతయొక్క చిహ్నములు గోచరమగుచుండును

NATIONAL ARCHIVES OF INDIA

మహమ్మదీయులచే పరిపాలింపబడి వారిముఖ్యపట్టణముగ పరిగణింప బడుటచే, పురమునందెచ్చటజూచినను గొప్పగొప్ప మశీదులు కాని పించుచున్నవి. అందు జమ్మాామశీదును, మరియొక చెరువు మశీదును చాల గొప్పవి. ఈచెరువుమశీదు చాల బాహుళ్యముగానుండి చాల పెద్దపెద్ద గోపురములను గలిగియుండుటయేగాక, యీమశీదు అడుగు మట్టమున పెద్దచెరువు సర్వదాపారుచుండును. మరియొకచో నూగు లాడు గోపురములుగల యొక పెద్ద మశీదుగలదు. ఇందలి విచిత్ర మేమనగా, యీమశీదునకుగల రెండుపెద్దగోపురములపైనెక్కి గట్టి గానూగులాడించినచో నవి యూగులాడును. వీటి నేనిపుణశాలి నిర్మించెనోగాని, నిర్మాణరహస్యమేరికిని గోచరముగాదు. ఈనాటి గొప్పగొప్ప "యింజనీయరు"లీ రహస్యమును దెలిసికొనవలెనని యారెంటిలో నొకగోపురమును కొంతవరకూడదీసిరనియు, వారికా నిర్మాణ విధానమయోమయముగా నుండుటచే కొంతవరకూడదీసి యంతట విడిచిపెట్టిరనియు నచ్చట వదంతిగలదు. తత్ఫలితముగా గాబోలు నొక గోపురమిప్పుడు విరిగిపోయినట్లుండెను.

ఈనగరము మహమ్మదీయులకేగాక హిందువులకుగూడ ప్రాముఖ్యమైనది. ఆప్రాంతములలో జైనమతము బాగుగ వ్యాపించి యున్నది. అహమ్మదాబాదునందు మిక్కిలిసౌందర్యమైనయొక జైనుదేవాలయము గలదు. ఆదేవాలయమును నిర్మించిన మహానుభావుడు రెండవ దేవుడనియే చెప్పవచ్చును. ప్రాణమొక్కటిదక్క మిగిలిన బ్రహ్మసృష్టినంతయు నాదేవాలయముపై కన్నులపండువగా రాతిచెక్కడము చేయబడియున్నది. లోపలి తెల్లనిచలువరాతి చెక్కడము లద్భుతముగా నుండెను. ఆదేవాలయమువంటి ప్రదేశముల చూ

చినప్పుడు హిందూదేశపు పూర్వపు ఔన్నత్యమును గొనియాడనివారును, మహమ్మదీయ మహాసామ్రాజ్య చిహ్నములజూచి కంటతడివెట్టనివారును ఉండబోరు.

ప్రస్తుతము అహమ్మదాబాదు వ్యాపారవిషయములో ప్రాముఖ్యత వహించియున్నది. పట్టణమునందెచ్చట జూచినను వస్త్రముల నేయుయంత్రశాలలు మిక్కుటముగా గలవు. ఊరినిండను మిల్లులకును ఫ్యాక్టరీలకును మితమే లేదు. అహమ్మదాబాదు ధోవతులని ప్రఖ్యాతిగా మనమువాడుకొనుచునేయుండెడివారము. ఇప్పుడుస్వదేశీయోద్యమము వచ్చినతరువాత కూడ అహమ్మదాబాదు తన పూర్వప్రాముఖ్యతను నిలుపుకొనినది. ఖాదీగుడ్డను తయారుచేయుటలో నాప్రాంతములకెల్ల గుజరాతు పేరుగాంచినది. ఖాదీనగరనిర్మాణమున కుపయోగించిన యంతులేని ఖాదీ దుప్పటికేకులే అహమ్మదాబాదప్పటికిని యిప్పటికిని యున్నతస్థితియందున్నదని రూఢిచేయుచున్నది.

## ఖాదీనగర్ (లేక) కాంగ్రెసునగరము.

సబర్మతీనదికి యొకవైపున అహమ్మదాబాదునగరమున్నది. రెండవవైపున ఖాదీనగరము నిర్మింపబడినది. నదియొడ్డునే కాంగ్రెసు మండపముచాలవైశాల్యమైనయావరణములో నెలకొల్పబడినది. ఆమందిరమునకు సింహద్వారమును జూచిన టాజ్ మహాల్ అదియేయని భ్రమపడునట్లుండెను. జూచినవారందరికిని అది రాతితోను సున్నముతోను గట్టబడినదని తోచును. దగ్గరకువెళ్ళి పరీక్షగా జూచినగాని యది ఖాదీగుడ్డలతోను, తడికలతోను నిర్మింపబడినదని

స్ఫురించినదిగాదు. ఈ సింహద్వారము రెండంతస్తులుగలిగి యిరుప్రక్కల రెండు చక్కని బురుజులతో నుండెను. రాత్రివేళల యందు విద్యుచ్ఛక్తి దీపములు మల్లెపూవ్రుల మాలలవలె నాభవనమునందంతటను బారులుబారులుగా మెరయుచున్నప్పుడా భవనపు సౌందర్యమును చూచితీరవలయునుగాని చెప్పనలవిగాదు. సింహద్వారముగుండ నాభవనపు టావరణములోనికి పోవగనే వాకిలిముందొక నీటికుండును మధ్యభరతమాత ప్రతిమయును విచిత్రముగా నమర్చబడియున్నవి. ఆయావరణములో మూడుభవనములు వేర్వేర నిర్మింపబడినవి. అందు కుడిప్రక్కన ఫలాహారముల యంగళ్ళశాలయును, యెడమప్రక్కన విషయనిర్ధారణ సభ మున్నగు స్వల్పసమావేశములు జరుగుటకొక భవనమును నిర్మింపబడియుండెను. ఇక ఆవరణమునకు నడుమ మహాసభాభవనము కడురమ్యముగా నెలకొల్పబడినది. ఆభవనమునకు చుట్టును ద్వారములు గలవు. ఆమందిరములోని కేగి యాభవనవైశాల్యమును దిలకించుచో కన్నులు మిరుమిట్లు గొల్పును. ప్రజలలో కొందరా భవనమునుచూచి యింగ్లాండుదేశమంతయు నీభవనములో నిమిడియుండదాయని నవ్వుకొనసాగిరి. పాశ్చాత్యనాగరకత యడుగంటెనోయన ఆభవనమునందెచ్చటను తచ్చిహ్నములగు కుర్చీలుగాని బల్లలుగాని రూపమునకైనను గానబడవయ్యె. ఇంక నామందిరమున జేసిన వివిధములగు నేర్పాటులుముచ్చటగా నుండెను. మందిరమునకు మధ్యగానొక యెత్తయిన మండప మేర్పరుపబడెను. ఆమండపముపై అగ్రాసనాధిపతిగారి పీఠమును దానిచుట్టును అఖిలభారతదేశీయ మహాసభోపసంఘ సభ్యులకును తదితర పేరెన్నికగాంచిన నాయకాగ్రగణ్యులకును స్థానము

లేర్పరచబడియుండెను. వారికి వెనుక ప్రేక్షకులను, కుడిభాగమున స్త్రీలకును స్థానములు నిర్మించబడెను. మిగిలిన స్థలమంతయు వివిధ రాష్ట్రీయ విభజన ననుసరించి ప్రతినిధులకు స్థానములు విధించబడెను. మంటపమునకు ముందు సుమారు పదిగజముల వెడల్పుగల దారి విడువబడెను. ఆదారి కిరుప్రక్కలను పత్రికా ప్రతినిధులును, క్లుప్తలిపివిలేఖకులును కూర్చుని వ్రాసుకొనుటకు వీలుచేయబడెను. ఇకభవనమునందు మధ్యభాగము మొదలుకొని నలుపార్శ్వములకును క్రిందిస్థలముయొక్క మట్టము క్రమముగా మెత్తుచేయబడి యుండెను. దీనివలన వెనుకకూర్చొనువారెత్తున నుండుటచే ముందుండువారడ్డము లేకుందురు. నేలయంతయు దట్టమైన తెల్లనిఖాదీగుడ్డలచే గప్పబడి యుండెను. పైకిజూచుచో రెండవయాకసమోయన్నట్లు ఖాదీదుప్పటి రేకులే గానుపించును. ప్రక్కలకు జూచిన ఖాదీదుప్పటిగోడలే గనుపించును. ద్వారములవైపుజూచిన ఖాదీదుప్పటి తలుపులే గానవచ్చును. ఇక లోనకూర్చునియున్న మహాజనమును చూతమన్నచో నన్నియు ఖాదీగుడ్డలచే తయారయిన ప్రతిమలే. ఇకలోనుండి బయటికివచ్చినచో వీధియంతయు ఖాదీటోపీల మయమే. చుట్టుప్రక్కల చూచినచో ఖాదీగుడ్డల వసతిగృహములు- ఖాదీగుడ్డల భోజనశాలలు- ఖాదీగుడ్డల అంగడిశాలలు- వేయేల ఖాదీనగరమునందు భూమ్యాకాశ వాయువులు మూడును ఖాదీగుడ్డలచే గప్పబడినట్లుండెను. ఇంకను ఖాదీనగరమును వర్ణింప నవకాశములేదు. కాలముచాలసంక్షిప్తముగనున్నది. మహాసభలో చర్చించబోవు విషయములు సామాన్యములుగావు. ఇట్టితరి మనము ఖాదీనగరమును గొనియాడుటలో కాలము వృథాపుచ్చవీలులేదు. సత్వరము మనమింక సభలోనికిప్రవే

శింపవలయు. ఒక్కవిషయముమాత్రము చెప్పిముగించెద. ప్రతినిధుల కేర్పరచిన వసతిశాలలు బారులు బారులుగా ఖాదీవస్త్రములతో నిర్మింపబడెను. వివిధరాష్ట్రీయనాయకులకు వేర్వేరపాకలు వేయబడెను. స్నానములకును, పాయఖానాలకును వేర్వేరపాకలు వేయబడెను. మహమ్మదీయులకు మాత్రము వేరొకఆవరణములో వసతిశాలలు గట్టబడెను. వారియావరణమునకు ముందు పెద్దరథమువంటి రాట్టమొకటి యెల్లప్పుడును తిరుగుచుండునట్లు చూడచక్కనై వెలయుచుండెను. ఖాదీనగర మంతటను గట్టితలుపులుగాని, రాతిగోడలుగాని గానరావు. కాని మహాజనులందరు ఎవరిగదిలో వారు ధనమును మిక్కిలివిలువగల సామానులను పారవేసి స్వేచ్ఛగా సంచరించుటకు పోయినను ఎవరిదిగాని ఒక్కవస్తువైనను పోయియుండలేదు. దీనికి ముఖ్యకారణమచ్చటి ప్రజల న్యాయస్వభావమును సద్గుణమునుఐయున్నవి. ఆనగరమును కాపలాగాయు స్వచ్ఛందసేవకుల జాగరూకతయు, కార్యదీక్షాతత్పరతయు వర్ణనాతీరములు. ఇంతటితో మనము సభారంగమున ప్రవేశింతము.

## సభలు.

(సభకువిచ్చేసిన వివిధనాయకులు)

సభలకు అసహాయోద్యమనాయక శిఖామణులలో జైలులోనున్న ఆలీసహోదరులును, లాలాలజపతిరాయ్, మోతీలాల్, నెహ్రూ, చిత్తరంజనదాస్ మున్నగు ప్రముఖులు దక్క మిగిలినవారిలో చాలమంది 24-వ తారీఖునకు లోపుగనే వచ్చియుండిరి. ఇతరనాయకులలో మదనమోహన మాలవ్యా, జిన్నా అన్సారీగార్లు వచ్చిరి. బిపిన్ చంద్రపాలుగారు వ్యాధిగ్రస్థులగుటచే వచ్చుటకిరాలేదు. అనిబిసెంటమ్మ వచ్చునేమోయని యెంచబడెనుగాని యామెగూడ వచ్చుటలేదు. స్త్రీరత్నములలో నగ్రగణ్యురాలయిన ఆలీసోదరుల వీరమాతయగు ఆలీబేగాముగారును, భారత స్త్రీ భూషణమగు

సరోజినీదేవియు సభకువిచ్చేసిరి. సరళాదేవియు, మహాత్ముని సతీతిలకమును, కస్తూరిబా సతీమణియు మరియనేక వివిధదేశ స్త్రీరత్నములును సభనలంకరించిరి. ప్రజాప్రతినిధుల నియమింపబడిన ఆరువేలకును షుమారయిదు వేలమంది వచ్చిరి. ఇక ప్రేక్షకులు భవనములో చోటున్నంతవరకు క్రిక్కిరిసి కూర్చొనిరి.

# ప్రథమప్రతినిధిమహాసభ.

## (హైందవ పార్లమెంటు)

### 36-వ దేశీయమహాసభ.

---

ఈ సభ 27-వ తేదీ రెండుగంటలకు కాంగ్రెసు భవనమున, తాత్కాలికాధ్యక్షులుగా నిర్ణయించబడిన ఆజ్మల్‌ఖానుగారి యధ్యక్షతక్రింద సమావేశమాయెను. యధావిధిగా దైవభక్తి, దేశభక్తి కీర్తనలతో సభప్రారంభమాయెను. సభావేదికకు మధ్య కొంచెమున్నత పీఠమున అగ్రాసనాధిపతిగారును మహాత్మ గాంధిగారును కూర్చొనిరి. వారికి సామీప్యములోనే వేదికపై మాలవ్యాగారును, సరోజినీదేవిగారును, జిన్నాగారును, సరళాదేవిగారును శంకరాస్వాములవారును మొదలయినవారు కూర్చొనిరి. భవనమంతయు క్రిక్కిరిసిపోయెను. సభా ప్రారంభమున "సుజలాం సుఫలాం" అను కీర్తన గుజరాతీస్వచ్ఛంద సేవకులు గడురమ్యముగ పాడిరి. పిమ్మట స్త్రీలు మృదుమధుర స్వరములతో మరికొన్ని కీర్తనలను పాడిరి. తరువాత నొక మహమ్మదీయ స్త్రీ చక్కని కంఠముతో హృదయకోశమును పెల్లగించుమాటలుగల దేశభక్తికీర్తనను గానము చేసెను.

### ఆహ్వానసంఘాధ్యక్షుడు.

అంతట ఆహ్వానసంఘాధ్యక్షుడగు వల్లభభాయి జే. పటేలుగారు (వి. జె. పటేలుగారి తమ్ముడు) సభ నుచితమర్యాదతో నాహ్వానించి అగ్రాసనాధిపతిగారిని కార్యనిర్వహణ బాధ్యతవహించుటకై వేడుకొనిరి. తత్సందర్భమున వారొసంగిన యుపన్యాసమునందలి ముఖ్యాంశములు.

హకీంజీ సాహేబ్, సోదరప్రతినిధులారా, సోదర సోదరీమణులారా,

ఇప్పుడు మనముఖ్యమిత్రులు చాలమంది జైలులో నున్నప్పటికిని, గతసంవత్సరములకన్న యీసంవత్సర మెక్కు డుత్సాహముతో నీమహాసభయందు జేరినాము. మన సోదరులు దేశసేవ జేసిజేసి యలసి నేడు ప్రభుత్వజైలులందు విశ్రాంతి గైకొనుచున్నారు.

ఈమహాసభయందు స్వరాజ్యస్థాపన మహోత్సవమును సలుపవలసి వచ్చునని మే మామహాకార్యమునకు తగిన యేర్పాటులు జేయవలెనని పెనుగులాడి జేసియున్నాము. కాని మనకింక నామహాద్భాగ్యము లభింపక, కష్టములందు మునిగితేలుచు, కఠినశిక్షల పాలగుచు మనమింకనుపరమేశ్వరుని పరీక్షలోనున్నాము. మే మెంత కష్టపడినను మాయేర్పాట్లయందు లోపము లనేకములుండవచ్చును. వాటి నన్నిటిని తమరు మన్నించవలెను.

## మన ప్రస్తుతోద్యమము.

పవిత్రవంతమైన మనయసహాయోద్యమ మింతవరకును మారాష్ట్రమందద్భుతమైన ఫలితములు గాంచెను. మేమందరమును మనోవాక్కాయ కర్మలందు దౌర్జన్యరాహిత్యమునే నమ్ముటయందు చాల యభివృద్ధిగలిగినదని దెలుపుటకు సంతసించుచున్నాము. హిందూముసల్మాను సఖ్యత చాల పెంపొందినది. అదేమోస్తరుగా పార్సీ క్రిస్టియన్ మున్నగువారితోగూడ మాపరస్పరమైత్రి అభివృద్ధిగాంచెను. మాకర్తవ్యమును మేము పట్టుదలతో నెరవేర్చుచున్నను మాతో నేకీభవించనివారియెడ సహనము సద్భావముగలిగియే యున్నాము. దౌర్జన్యరాహిత్యమున కిదియె ఆయువుపట్టు. ప్రభుత్వపాఠశాలల బహిష్కరణవిషయములో మేము యెక్కువ పనిచేయగలిగితిమి. అనేక పెద్దపెద్దస్కూళ్ళను జాతీయపాఠశాలలుగా మారినవి. జాతీయసర్వకళాశాలయు తత్శాఖలును విరివిగా నున్నవి. జాతీయవిద్యాలయములలో 31, 000 మొగపిల్లలును ఆడపిల్లలును చదువుచున్నారు. ఇక ఖద్దరుగుడ్డ విషయములో మేము ప్రత్యేకముగా కృషి సలిపితిమి. రెండుసంవత్సరముల క్రిందట మారాష్ట్రమున నొక్కరాటమయినను లేదు. ఇప్పుడో 110,000 రాటములు పనిచేయుచున్నవి. మారాష్ట్రములో స్వదేశి యభివృద్ధికి కాంగ్రెసుమందిరము వగయిరాల కుపయోగించిన 5 లక్షల విలువగల వస్త్ర

మే తార్కాణము. మద్యపాననిషేధ విషయములో గూడ మేము చాల జయము బడసితిమి. అస్పృశ్యతవిషయములో మేము చాల యెక్కువపనిచేసితిమని నమ్ముచున్నాము. మన పంచములు బహిరంగసభలకు స్వేచ్ఛగా వచ్చుచున్నారు. జాతీయపాఠశాలలోనికి వారికి రానర్హతగలదు. ఆచరణమట్టుకు విరివిగా జరుగుచుండలేదు. పంచములయెడ యిదివరకున్న దృక్పథము మారినది. ఇంకను చాలపని జరగవలసియున్నది. పంజాబు బెంగాలు మొదలయినచోట్ల జరిగినట్లు కాలముయింకను కష్టముల ననుభవించియుండలేదు. మాదౌర్జన్యరాహిత్యము మాదుర్బలత్వమువలనగాక మా ఆత్మనిగ్రహముపై నాధారపడియున్నది. సూరతు, నడియాదు మ్యునిసిపాల్టీల అధికారమునుండి జాతీయపాఠశాలలను ప్రభుత్వమువారు బలవంతముగా వశపరచుకొనుటచే మాసాత్వికనిరోధమును కనపరచుట కవకాశము చిక్కెను. అహమదాబాదునందుకూడా యిట్టి స్థితియే సంభవించియున్నది. ఇక చిట్టచివరకు శాసన తిరస్కారము నుపయోగింపవలసివచ్చును. శాసన తిరస్కారమునకు బార్డోలి, ఆనంద తాలూకాలు తయారు చేయబడుచున్నవి. ఎన్నికష్టములు గలిగినను శాంతముతో సైచుకొను నాత్మశక్తిని మాకొసగుగాక యని పరమేశ్వరుని ధ్యానించుచున్నాను. మేమేపనియు త్వరపడిచేయము. మీరెల్లరును మీఆత్మ గౌరవమును కాపాడుకొని జన్మహక్కులను పాలించుకొందురని నమ్ముచున్నాను.

నేటిమహాసభకు దేశబంధు చిత్తరంజన్ దాసుగారు రాజాలకున్నను, ఆయన అంతరాత్మమట్టుకు మనతోనున్నది. ఆయాన యుత్సాహ యుతమయిన పవిత్రసందేశమును మనకంపియున్నాడు. ఆయన స్థానమున తాత్కాలికాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన హకీమ్ అజ్మల్ ఖాన్ గారు మన అదృష్టవశమున దొరికియున్నారు. హిందువులకును మహమ్మదీయులకును కూడ వారియెడ గాఢమయిన విశ్వాసముగలదు. వారివిషయమింకను విస్తరించుటనవసరముగాన వారిని వారి యధ్యక్షపదవి నంగీకరించెదరని ప్రార్థించుచున్నాను.

## అజ్మల్ ఖాన్ గారి ప్రారంభోపన్యాసములోని ముఖ్యాంశములు.

సోదర సోదరీప్రతినిధులారా, మహాజనులారా,

ఈ కాంగ్రెసు మహాసభయొక్క చారిత్రలో ప్రజలచే నెన్నుకొనబడిన యధ్య

త్ర్యుడు జైలులోనుండి సభ సాగించుటకిదియే మొదటిసారి. ప్రభుత్వమువారవలంబించిన నిర్బంధవిధానము ననుసరించి మనఅధ్యక్షులగు దాసుగారిచ్చట నుండజాలకపోయిరి. ఆమహనీయుని దేశభక్తినిగాని ఆయనచేసిన మహాకార్యములనుకాని వివరించుట అనవసరము. దేశమునందాయనకుగల మహాపలుకుబడియే ఆయన ప్రఖ్యాతికి తార్కాణము. ఈధీరుడు నిర్భయముగా జైలుకునడిచి ప్రజలచే నెన్నుకొనబడి తనమర్యాదను బాగుగానిలుపుకొనెను. ఆయన యాత్మత్యాగమును సంతోషముతో కష్టముల నెదుర్కొను నుత్సాహమును అఖండధైర్యమును చెప్పనలవికాదు. అట్టిమహనీయుని స్థానమును నేనాక్రమించుటకు నేను సమర్థుడనుగాకపోయినను నన్ను మీరెన్నుకొనినందుకు మీకు వందనములు. నాపై మీరుంచిన విశ్వాసము నిలుపుకొని సమయము వచ్చునపుడు దేశముకొరకు నాసర్వమును సర్పించగలనని నేను నమ్ముచున్నాను.

## అ స హా యో ద్య మ ము.

ఈవిషయమును పూర్తిగ చర్చించుట కవకాశము లేకపోయినను క్రిందటి కాంగ్రెసు సభనాటినుండి నేటివరకును గలిగిన యుద్యమాభివృద్ధి నించుక వివరించెద. దేశములో నన్నిప్రాంతములందును యుద్యమము మూలమూలలకుగూడ వ్యాపించినది. ప్రతివారును స్వరాజ్యసంపాదనమునకు త్యాగమునుసేయ సంసిద్ధులయి యున్నారు. ఈయుద్యమము ప్రపంచమంతటను ప్రాకిపోవుచున్నందుకు మనము గర్వపడవలసియున్నది. ఈజిప్టుదేశము మనమార్గము నవలంబించి కృషిసలుపుచున్నది. మనదేశమునందు స్త్రీ పురుషులత్యంత కుతూహలముతో నసహాయోద్యమము నవలంబించి పెద్దపెద్ద త్యాగములను చేసి యిష్టములతో కష్టముల ననుభవించుటను జూడ, నుద్యమపవిత్రత నెవ్వరును శంకింపజాలరు. ప్రభుత్వమువారెట్టి నిర్బంధశక్తుల నుపయోగించినను ప్రజలలో దౌర్జన్యమనుమాట లేకుండుట చాల సంతోషవిషయము. ప్రతివారును చిరునగవుతో జైలులకేగుచున్నారు. ప్రభుత్వమువారెన్ని విధముల నిర్బంధములకు గడంగెదరో ప్రజలలో నంత స్వరాజ్యకాంక్ష పెచ్చుపెరుగుచున్నది. ప్రజలయొక్క సాధారణ పౌరత్వహక్కులకు భంగమువాటిల్లినప్పుడు ప్రజలు జయిలునకేగ తెగనియాత్రను జేయుచున్నారు. దేశము తన సొంతజవాబుదారిని గ్రహించి చాల మనోదార్ఢ్యముతో మెలగుచున్నది, ఈజ్ఞానోదయము ఆసియా, ఆఫ్రికా ఖండములందేగాక యూరపునుగూడ క్రమముగా మేలుకొలుపుచున్నది.

NATIONAL ARCHIVES OF INDIA

## యువరాజాగమనము.

యువరాజుగారిపై మనకెట్టిద్వేషమును లేదు. కాని మన దివాలాపరిభుత్వము పోగొట్టుకొనిన ప్రఖ్యాతిని మరల నీయనమూలముగా స్థాపించుకొనుట మనమంగీకరింప జాలము. అదిగాక ఆయనకు స్వాగతమిచ్చుటకు మనకిప్పుడు సంతోషసమయము కాదు. పంజాబు ఖిలాఫత్ అన్యాయములకై దేశమింకను దుఃఖములోనున్నది. స్వరాజ్యమునకయి ప్రజలింకను పరితపించుచున్నారు. ఇట్టితరి యువరాజునెడల మనకెట్టి సంతసమును గలుగ నేరదు. ఈయనరాక సందర్భమున దేశమునజరిగిన విపరీతచర్యలకు ప్రభుత్వమువారే కారకులుగాని మన మెంతమాత్రమును గాము.

## ప్రతిపక్షులు.

మన ప్రతిపక్షులు మనయుద్యమము పరాజయము గాంచినదని చెప్పుచు, అందుకు తార్కాణముగా ప్రభుత్వపాఠశాలలును, శాసనసభలును, న్యాయస్థానములును యథావిధిగా సాగుచున్నవని బలుకుచున్నారు.

ఈసందర్భములో పాఠశాలలవిషయమై కలకత్తా వైసుఛాన్సలర్ గారు చెప్పినది గమనించవలయునని నేను కోరుచున్నాను. మనయుద్యమమువలన విద్యార్థులసంఖ్య చాలపడిపోయినదని ఆయన చెప్పియుండెను. అదిగాక పాఠశాలలు, శాసనసభలు ప్లీడరులు, వీరిప్రఖ్యాతిదేశమున నెట్టియధోగతి పాలయ్యెనో గ్రహించవలయును. బిరుదములు ధరించువారిగతిగూడ నట్లే యయ్యెను. ఇక ప్రభుత్వోద్యోగుల రాజీనామాలు క్రమక్రమముగా నెక్కువగుచున్నవి. మనలో కొందరు నిజమయినదేశభక్తిగల మితవాదులుగూడ గలరనుమాట వాస్తవము. వారికింకను మనయుద్యమముపై నమ్మకము కుదురక మనతో చేరియుండలేదు. వారి హృదయములలోని దేశభక్తిజ్వాలలు నెప్పుడును చల్లారక వారు త్వరలో తమపొరపాటును గ్రహించి మనలోజేరి నాయకులస్థానము నాక్రమింతురని నేను గట్టిగా నమ్ముచున్నాను

## మాపలాలు.

మాపలాలు విషయములు ముచ్చటించకుండా నాయుపన్యాసమును ముగియింప జాలను. వారి విషాదస్థితి చాల దుర్భరము. ఈసందర్భమున మాపలాలపట్ల ప్రభుత్వము

వారి చర్యలను హిందువులయెడ మోపలాల దుండగములునుకూడ విచారకరమయిన విషయములే. మోపలాఅల్లరులను పురిగొల్పుటకు ప్రభుత్వమువారే బాధ్యులు. అచ్చట వారవలంబించిన నిర్భంధవిధానము నే మనుష్యప్రాయుడును సహింపజాలడు. పూర్వము అమృతసరములో ననుభవించిన మాయందరికిని ప్రభుత్వమువారి దుష్కృత్యములు ఘోరచర్యలు తెలియును. మొన్నటి రయిలులోని ఘోరమరణములు కర్మవశాత్తు బయలుపడినవి. ఇట్టివిపరీతచర్యలు యింకెన్నిగలవో? ఇక హిందువులకుజరిగిన అవమానములకు మోపలాలు నిందితులే. ఏకొందరు బుద్ధిహీనులో యట్టియకృత్యములు గావించియుందురు. మోపలాలందరు పాతకమున కొడిగట్టుకొని యుండరని నేను నమ్ముచున్నాను. హిందూసోదరులయెడ దుష్కార్యములను గావించిన మోపలాలకై నేను నిశ్చయముగా విచారించుచున్నాను. యికముందిట్టి పనులు గావించి యిస్లాము మతమునకు కళంకము తేకుండా మెలగెదరని నమ్ముచున్నాను.

మహాజనులారా, మనదేశమద్భుతమైన బాధల ననుభవించుచున్నది. గాని యీ బాధ స్వాతంత్ర్య జననసమయమున భరతమాతకు గలుగు ప్రసన వేదనవంటిది. ఇక మన యవ్వనభారతము త్వరలో పూర్వపునౌన్నత్యమును సంపాదించి ప్రపంచమునందు తన యగ్రస్థానము నాక్రమించుకొనుగాత!

## చిత్తరంజనుని ప్రబోధము.

(శ్రీమతి సరోజినీదేవిగారు దాసుగారియొక్కయు, దాసుగారి సతీమణి యొక్కయు సుతేజంబులగు సందేశవాక్యంబుల గంభీరస్వనముతో చదివి, దేశభాషలలోనికి తర్జుమా చేసెను.)

ప్రభుత్వమును లోబరుచుకొనుటకై మన స్థితిగతులనుబట్టి మనకు మిగిలినది నిరాకరణోద్యమను శాంతియుద్ధమొక్కటియే. "స్టోక్సు"గారు చెప్పినట్లు సహాయనిరాకరణమనగా, ధర్మమునకును న్యాయమునకును విరుద్ధమైనటువంటి పరిస్థితులకు లోబడక నిరాకరించుటయే. దీనినిబట్టి మనయవసరమును గమనుకొనుటకయినను సరే యధర్మపరులతో కలిసిమెలసి పనిజేయుటకు మనము నిరాకరించవలయును. ఈయుద్యమ సిద్ధాంతమంతయు నిరాకరణభావముపై నాధారపడియున్నట్లు కనపడినను, నిజమున కీసిద్ధాంతసారమాస్తిక భావముపై నాధారపడియున్నది. ఇందుమైకి నిరాకరణభాగము ప్రధాన

ముగ గనబడినను, ఇందలి నిర్మాణభాగముగూడ చాలప్రాముఖ్యమైనది. ఈనిరాకరణ తత్వము మనల నుత్సాహపూరితులజేసి మనలో విశ్వాసమును పురిగొల్పుచు, నుద్యమము పట్ల నమ్మకమును పెంపొందించును.

తమ త్యాగబలమువలనను తమ కష్టానుభవమువలనను స్వరాజ్యము చేరువగుచున్నది గదాయని యుప్పొంగుచు, దిగ్విజయము నిశ్చమని నమ్మి, కళకళలాడు ముఖబింబములతో కృష్ణజన్మస్థలంబులకేగు, వందలకువందల దేశీయసేవకులదెస నొక్కసారి తేరిపారజూడుడు. ఊరక నే యాలీసోదరులు తమయత్యద్భుత జీవితమంతయు ధారవోసి యఖండత్యాగమునుజూపి కష్టముల ననుభవించుచుండిరా? చావునకును వెరువని మహాధైర్యశాలులలో నగ్రగణ్యుడగు లజపతిరాయ్ ధీరుడు నిరంకుశాధికార ప్రభుత్వమువారి యాజ్ఞను వారిమొగముమీద పారవేసి, ధిక్కరించి, తనకొరకెదురుచూచుచున్న కారాగృహములోజేరుట వ్యర్థమైపోవునా? మనుజులలో రాజభోగము ననుభవించు పండిత మోతీలాల్ నెహ్రూ మహనీయుడు తనసౌఖ్యసౌభాగ్యములనెల్ల విసర్జించి, తననుయావజ్జీవబానిసగా జేయు ప్రభుత్వపుటాజ్ఞ నుల్లంఘించి, యధికార మదమాత్సర్యములవలన గావించబడు శిక్షావిధానమునకెల్ల నంగీకరించి జైలుజేరుట నిరర్థకమగునా? (ముమ్మాటికి కానేరదు).

విద్యార్థులే మాతృదేశమునకు ఖ్యాతిదేగలరు. దేశౌన్నత్యము విద్యార్థులపైననే యాధారపడియుండును. దేశమాత వారిపయి నాశలన్నియు నిలిపియుండును. ఉద్యమమునకు వారే నూతనవికాస మొసగవలయును. జయముగూడ వారివలననే తప్పక సిద్ధించును. విద్యార్థులారా, వెనుదీయకుడు.

## దాసు సతీమణిగారి సందేశము.

ఈసమయమున ప్రతిమనుష్యుడును స్త్రీయును తనలోతాను "నేనీసంగ్రామసమయమున భరతమాత పక్షమున నుంటినా లేదా"యని అడుగుకొనవలయును. మన మెల్లరమును మనహృదయకోశములను చక్కగా తిలకించుకొని "యిప్పుడుతప్పితే యిక నెప్పటికి నిస్తరణము దొరకదని" గ్రహించి ప్రత్యుత్తరము చెప్పుకొనవలయును. ఇట్లూరక ప్రత్యుత్తరమిచ్చుటయేగాక అందలి జవాబుదారిని మనమువహించవలయును. మన అం

తరాత్మలో నిశ్చయముగా మనము మాతృభూమిపక్షమున నున్నామనినమ్మినచో మనము విసుగులేకుండా పనిచేయుటయే కావలెను. అంతకంటే ఎక్కువ మనకక్కరలేదు. ఈ మాత్రమును మనముచేయజాలమని యనుకొనలేము. కాబట్టి మీలో ప్రతిప్రతినిధియు స్వచ్ఛందసేనలో చేరవలయునని దీక్షగైకొనుడు. ప్రతి కాంగ్రెసుసభ్యుడును తత్క్షణము శాంతిసేనలో చేరవలయును. ప్రస్తుతము దేశములోని ప్రతిస్త్రీయును మనుష్యుడును కాంగ్రెసు సేవకులలో జేరుటకు సిద్ధముగా నుండవలయును. దేశమంతయు కాంగ్రెసు పనిలో మగ్నమయియుండవలెను. మన శాంతియుద్ధము జయప్రదముగా ముగియువరకును మనమామూలు పనులన్నియు కట్టిపెట్టవలయును. స్త్రీపురుషులెల్లరును తమకవకాశముండగనే విసుకువిరామములేకుండ కృషిసలుపవలయును. అప్పుడు నిశ్చయముగా మనగమ్యస్థానమును చేరికోెదము.

ఇంతటితో మొదటిరోజు మహాసభముగిసెను. మరుసటిదినము 1 గంటకు మరల సమావేశమగును. ఈలోపల విషయనిర్ణయసభకూడ జయప్రదముగ ముగిసెను.

## విషయనిర్ధారణసభ.

ఈసభ యీసంవత్సరము ప్రత్యేకముగా నెన్నుకొనబడక, అఖిలభారతదేశీయోప సంఘమువారే యీపనిని నిర్వహించిరి. ఆసభకు మాలవ్యా, జిన్నా, సరళాదేవి సరోజినీదేవి, సి. యఫ్. ఆండ్రూసు శ్రీనివాసయ్యంగారు మున్నగువారు హాజరైరి. ముఖ్యమైన చర్చయంతయు నీసభలోనే ముగిసెను. సభాప్రారంభముననే మహాత్ముడొక పెద్దతీర్మానము నుపపాదించెను. (తీర్మానము రెండవదిన మహాసభలో చదువబడును) ఆతీర్మానమునకనేకసవరణలు తేబడినవి. అందు హజ్రత్ మోహానిగారి సవరణలు చాలబలమైనచర్చ కవకాశము గలిగించెను. ఆయనసవరణలు "శాంతిబద్ధమైయుండుట యెల్లప్పుడును పనికిరాదనియు, సైనికశాసనమున్నగు సమయములందు కనపడిన విరోధిని కనపడినట్లు పరిమార్చుట (guerilla warfare) మొదలగు దౌర్జన్యసహిత ప్రయోగముల నుపయోగింపవలసి వచ్చుననియు, మనముకోరు స్వరాజ్యమనగా బ్రిటిషు సంబంధములేని సంపూర్ణప్రజాప్రభుత్వమని నిరూపణ సేయవలయుననియు. దేశమంతయు నెదురుచూచుచున్న ప్రకారము 31 డిసెంబరు 1911 తారీఖునాడు స్వాతంత్ర్య ప్రకటన గావింపవలయుననియు సూచించుచుండెను. (ఈయన సంపూర్ణవాదనకు ముందు ముద్రిం

పబడు ముస్లిములీగు అధ్యక్షుకోపన్యాసమును చదువవలయును.) ఈయన సవరణలన్నియు సులభముగా వీగిపోయెనుగాని, సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము మట్టుకు చాలమంది నాకర్షించెను. ఆసవరణకు వ్యతిరేకముగా మాట్లాడుచు మహాత్ముడు, మితవాదులను గూడ మనలోకలుపుకొని పోవలయుననియు, ఇదివరకున్న కాంగ్రెసు సాంప్రదాయము బ్రిటిషుసంబంధము గోరువారికిని గోరనివారికినిగూడ ననుకూలముగ నుండుననియు తన నిశ్చితాభిప్రాయమును దెలిపెను. మదనమోహన మాలవ్యాగారసలు తీర్మానమునకే వ్యతిరేకమును జూపుచు, ప్రభుత్వమువారితో రాజీసమస్య పరిష్కారమగువరకును తీవ్రమగు శాసనోల్లంఘనము నాపుదలచేసి రాజీకి ప్రయత్నములుసేయు తమకవకాశము గలిగించవలయుననియు, సభవారు రాజీవిషయములో తమయనుమతిని జూపవలయునని హెచ్చరించిరి. తుదకు సవరణలన్నియు నోడిపోయి మహాత్ముని అసలు తీర్మానము చాలమందిచే నామోదింపబడినది. తరువాత మరి నాలుగయిదు స్వల్పతీర్మానములజేసి సభముగిసెను.

## కాంగ్రెస్ రెండవ దినచర్య.

( ముఖ్యతీర్మానము లామోదింపబడి సభ ముగియుట )

ప్రార్థనానంతరము మహాత్ముడుపపాదించిన తీర్మానము—

"గతసంవత్సర జాతీయమహాసభ నాటినుండియు దౌర్జన్యరహిత సహాయనిరాకరణోద్యమము దేశీయులయందు నిర్భయత్వ, స్వార్ధత్యాగ, ఆత్మగౌరవములు చాల పెంపొందించి యుండుటచేతను, మరియు నీయుద్యమము ప్రభుత్వ ప్రఖ్యాతిని చాల పడగొట్టుటచేతను, ఈయుద్యమఫలితముగా దేశమంతయు నతితీవ్ర గమనమున స్వరాజ్యము దెస జనుచుండుటవలనను,— కలకత్తా మహాసభలో నామోదింపబడి మరల నాగపురమునం దేకగ్రీవముగా స్థిరపరుపబడిన సహాయనిరాకరణ సంపూర్తిక తీర్మానము నీసభవారు దృఢపరచుచు, పంజాబుఖిలాఫతు సమస్యలకు పరిహారము గలుగువరకును, హిందూదేశ ప్రభుత్వాధికారము బాధ్యతవహించని రాజవర్గమువారి హస్తములనుండి ప్రజాప్రభుత్వ హస్తములజిక్కి స్వరాజ్యము స్థాపితమగువరకును, దౌర్జన్యరహిత నిరాకరణోద్యమము నేరాష్ట్రమున కారాష్ట్రము నిర్ణయించుకొనురీతి యిదివరకున్న నత్యధికపట్టుదలతో తీవ్రముగా కొనసాగించుట కీసభవారు నిశ్చితాభిప్రాయమును గలిగియున్నారు.

మరియును, రాజప్రతినిధిగా రిటీవల గావించిన యుపన్యాసములలోని బెదిరింపులవలనను, ఆ వెంటనే వివిధరాష్ట్రములలో స్వచ్ఛందసేవకా దళముల చెదలగొట్టుట, బహిరంగసభలను, కేవలము వ్యావహారిక సంబంధమైన సంఘసభలనుగూడ నన్యాయ నిరంకుశపద్ధతులపయి బలవంతముగా నాపుదలచేయుట, అనేకరాష్ట్రములలో కాంగ్రెస్ప్రచారకులను నాయకులను బంధించుట మొదలగు వివిధనిర్బంధవిధానములవలనను, ఈ నిర్బంధవిధానము కాంగ్రెస్ ఖిలాఫత్ ఉద్యమముల నిర్మూలముజేసి, వాటియుపయోగము ప్రజలకు లేకుండజేయ నుద్దేశింపబడుటవలనను—ఈసభవారు తక్షణమే యితర కాంగ్రెస్ ఖిలాఫతు పనినంతయు నావసరమగునంతవరకు కట్టిపెట్టవలయునని తీర్మానించుచు, ప్రజలందరును దేశమంతటను స్థాపింపబడు స్వచ్ఛంద శాంతిసేనలోజేరి, యేవిధమయిన పటాటోపమును లేకుండ నెమ్మదిగా కారాగృహముల నింపెదరని వేడుకొనుచున్నాను.

స్వచ్ఛందసేవకా దళములను బొంబాయిలో 23 డిసెంబరు తారీఖున కాంగ్రెస్ స్థాయిసంఘమువారు నిర్ణయించిన ప్రకారమేర్పరచబడి, యందుజేరు ప్రతివారు నీక్రింది షరతుల నంగీకరించి దస్కతుచేయవలయును.

## షరతులు.

దైవసాక్షిగా నేను నమ్మునదియేమనగా—

(1) జాతీయ స్వచ్ఛంద సేవకాదళములో నేనొక సభ్యునిగా జేరదలచితిని.

(2) ప్రస్తుతము మనదేశ స్థితిగతులనుబట్టి దౌర్జన్యరాహిత్యమే పంజాబు ఖిలాఫతు సమస్యలను పరిష్కరించి, స్వరాజ్యమునుసాధించి, హిందూ ముసల్మాను, పార్సీ, క్రిస్టియను, సిక్కు, యూదు, మతస్థులవారియం దైకమత్యమును కేంద్రీకరించి యేకభారతిజాతి నేర్పరుచునను గట్టినమ్మకము నాకు గలుగుటచే, నేనీ సేవకాదళమునం దున్నంతకాలము మనోవాక్కాయ కర్మలందు దౌర్జన్యరాహిత్యమునే నమ్మెదను, నా స్వభావమునే దౌర్జన్యరాహిత్యమున కనుగుణ్యముగా మార్చుకొన ప్రయత్నము జేసెదను.

(3) మనదేశములోని వివిధమతస్థుల యైకమత్యమునందు విశ్వాసముంచి నేనందుకై పాటుపడెదను.

(4) మనదేశయార్థిక, రాజకీయ, నైతిక, యభివృద్ధికి స్వదేశీయుద్యమే మావశ్యకమని నమ్ముచు, నేనుసర్వదా యితరగుడ్డల నంటకుండ రాట్నపుగుడ్డల నే ధరించెదను.

(5) నేనొక హిందువునయ్యును, అంటరానితన మను చెడుగును రూపుమావుట యావశ్యకమనియు న్యాయమనియు నమ్ముచు, అవకాశమున్నప్పుడెల్ల నిమ్నజాత్యుద్ధరణమునకు తోడ్పడుచు, సాధ్యమైనంతవరకు వారితో కలసిమెలసి యుందును.

(6) ఈ స్వచ్ఛంద సేవకా సమితులందీ ప్రమాణసూత్రములకు విరుద్ధముగాని నిబంధనలన్నియు నంగీకరించి, నాపయియధికారుల సలహాలను నెరవేర్చుచుండెదను.

(7) నామతముకొరకును, నాదేశముకొరకును, కారాగృహశిక్ష అక్రమ బల ప్రయోగము, తుదకు చావైనను మారుమాటబలుకకుండ ననుభవించుటకు సిద్ధముగా నున్నాను.

(8) నేను చెరసాలయందుంచబడినప్పుడు నాకుటుంబమునకును నాపరివారమునకును కాంగ్రెసునుండి యెట్టిసాయము నపేక్షింపను.

యీనిబంధనల నంగీకరించి 18 యేండ్లకు పైవయస్సుగల వారందరును తక్షణము స్వచ్ఛందసేనతో జేరెదరని యీమహాసభవారు నమ్ముచున్నారు.

మరియు,—

బహిరంగసభల నాపుదలచేయుటయేగాక, కార్యనిర్వాహక సంఘసభలనుగూడ బహిరంగసభలతోపాటు జూచుటకు ప్రయత్నింపబడుటచే ఈసభవారు పయిరెండువిధముల సభలను జరుపవలయుననియు, బహిరంగసభలను మైదానములందుగాక మందిరములందేర్పరచి, టిక్కట్లవలన సభికులనురానిచ్చి, సాధ్యమయినంతవరకు ముందుగా ప్రకటింపబడిన యుపన్యాసకులచే తయారుచేసికొని రాబడిన వ్యాసములను చదివించవలయుననియు, ఉద్రేకమును గలిగించి సభికులను దౌర్జన్యమునకు పురికొల్పుట కొంతమాత్రము నవకాశములేకుండ శ్రద్ధతీసికొనవలెననియు, ఈసభవారు సలహానిచ్చుచున్నారు.

అధికారమునందున్న ప్రత్యేకపురుషులుగాని, అధికారవర్గముగాని యిష్టమువచ్చినట్లు నిరంకుశాధికారమును చెలాయించుచున్నప్పుడు అట్టియధికారమును మాన్పుటకు మామూలుప్రయత్నములన్నియు నిష్ఫలములగునెడల సాయుధ తిరుగబాటునకు బదులు వినయపూర్వక శాసనతిరస్కారమే ( civil-disobedience ) నాగరక ప్రపంచసాధ

వమని యీసభవారునమ్ముచు,— శాంతిపద్ధతులలో నమ్మకముగలిగినట్టియు, భారతీయ ప్రజలకు జవాబుదారీ వహించని ప్రభుత్వమును తొలగించుట కేదోయొక విధమయిన త్యాగముదప్ప వేరొకసాధనలేదని నమ్మినట్టియు, కాంగ్రెసుప్రచారకులును తదితరులును ఎవరికివారొక్కొక్క రట్టిశాసనతిరస్కారము నుపయోగించవలెననియు, ఢిల్లీలో జరిగిన కాంగ్రెసుసంఘమువారి తీర్మానము ననుసరించి దౌర్జన్యరాహిత్య తత్వము బాగుగా బోధపడిన ప్రదేశములలో ప్రజాసామాన్యము శాసనముల నుల్లంఘించవలెననియు ఈమహాసభవారు సలహానిచ్చుచున్నారు.

మరియు,—

ఒక్కొక్క (Individual) శాసనతిరస్కారముగాని, (mass. c. D) ప్రజాసామాన్య శాసనతిరస్కారముగాని, స్వరక్షణార్థ ముపయోగించినను ప్రభుత్వమునెది రించుట కుపయోగించినను, తగిన కట్టుదిట్టములతో కాంగ్రెసు స్థాయిసంఘమువారి యొక్కయు, రాష్ట్రీయసంఘముల యొక్కయు సలహాల ననుసరించి యమలులో పెట్టబడి నప్పుడు కాంగ్రెసుయొక్క యితరపనులన్నియు నాయాసందర్భములలో నావసరమగు నంతవరకు కట్టిపెట్టవలయును.

ఈమహాసభవారు 18 యేండ్లకుపయి యీడుగల విద్యార్థులందరును ముఖ్యముగా జాతీయపాఠశాలలలోని విద్యార్థులు తక్షణమే స్వచ్ఛంద సేవకా ప్రమాణపత్రముపై దస్కతుచేసి శాంతిసేనలో చేరెదరని కోరుచున్నారు.

కాంగ్రెసుప్రచారకులలో చాలమంది త్వరలో నిర్బంధింపబడుదురు గావున కాంగ్రెసుసంబంధమైన కార్యనిర్వహణమును యథావిధిగా సాగించుటకు, తిరిగి వేరొకపద్ధతిని నిర్ణయించువరకును మహాత్మగాంధిగారి నీసభవారు కార్యనిర్వాహక సర్వాధికారిగా నియమించుచు వారికి, ప్రత్యేక కాంగ్రెసుమహాసభను కాంగ్రెసుసంఘ స్థాయిసంఘసభలను గావించుహక్కుతో సహా అఖిలభారత కాంగ్రెసుసంఘమునకున్న పూర్తియధికారము నిచ్చుచున్నారు. రెండు కాంగ్రెసుసంఘసభలకు మధ్య జరుపవలసిన కార్యనిర్వాహకాధికారమును, అత్యవసర సమయమునందు తనతరువాత తనపనిని నిర్వహించుట కింకొకరిని నియమించునధికారముగూడ గాంధిగారికొసగబడినవి. ఈయనకీయబడిన యధికారములన్నియు నీయనతరువాత వరుసగా నియమింపబడువారి కందరికినిగలవు. కాని

యిండియా ప్రభుత్వముతోగాని, యింగ్లాండు ప్రభుత్వముతోగాని రాజీ చేసికొనుటకును, కాంగ్రెసు సాంప్రదాయమును మార్చుటకును గాంధిగారికిగాని వారితరువాతవారికిగాని యధికారములేదు. స్థాయిసంఘమువారును, పిమ్మట మహాసభవారును ఆమోదింపకుండ నాపనులు జరుగకూడదు.

దేశముకొరకును అంతరాత్మకొరకును ప్రస్తుతము కారాగృహశిక్ష ననుభవించుచున్న దేశభక్తులనందరిని యీమహాసభవా రభినందించుచు, వారిత్యాగబలముచే స్వరాజ్యము చేరువగుచున్నదని గమనించుచున్నారు".

ఈపయితీర్మానము నుపపాదించుచు మహాత్ము డిట్లుపన్యసించెను.—

"ఈతీర్మానవిషయములో నేనెక్కువ ముచ్చటించవలసిన యవుసరములేదు. ఇప్పటికి 15 మాసములనుండి యీమహోద్యమములో నారితేరిన మీవంటి ప్రతినిధులకు నాదీర్ఘోపన్యాస మిప్పునగత్యము. ఇన్నాళ్ళనుండియు కాంగ్రెసుసంఘ స్థాయిసంఘ తీర్మానములను మీరుజాగ్రత్తగా చూచుచుండినచో ఈతీర్మానము మనపరిస్థితుల ననుసరించి సమంజసముగా పొందుపరుపబడినదని మీకేతోచును. ఇటీవల రాజప్రతినిధిగారి బెదరింపులకును, ప్రభుత్వమువారిచే నవలంబింపబడి తీవ్రముగా వ్యాపించుచున్న నిర్బంధ విధానమునకును, ఆత్మగౌరవముగల యేజాతియైనను చెప్పవలసిన జవాబీతీర్మానమునందు జూపబడినపద్ధతియే. ఈతీర్మానమునుబట్టి మనముపరులపై నాధారపడియుండు నవస్థ గడచి, స్వయంశక్తిని జాటుచున్నామని తేలును. మనదేశము తనప్రతినిధులద్వారా తన యిష్టమువచ్చినమార్గము దొక్కునేగాని పరమేశ్వరునిపైదక్క మరియేయితరులపయినను ఆధారపడియుండదని యీతీర్మానము రుజువుచేయుచున్నది.

ఈతీర్మానము మన యప్రతిహతమైన ధైర్యస్థైర్యముల రూఢిపరచుచు, మన హక్కులను స్థిరపరుచుకొని ప్రపంచములో తలయెత్తగలమను జాతీయ మనోనిశ్చయమును సూచించును. ప్రభుత్వమువారికి బహిరంగముగా "మీరేమిజేసినసరే, మమ్మెంతనిర్బంధించిననుసరే, మీరొకప్పటికి మీప్రస్తుతచర్యలన్నిటికి మీకిష్టములేకపోయినను పశ్చాత్తాపము జూపునట్లు మేము జేసెదము"అని స్పష్టముగాచెప్పుచున్నది. ఇంకను వారుబాగుగా యోచించి తామేమిచేయుచున్నారో జూచుకొనవలయుననియు, 30 కోట్ల హైందవులను శాశ్వతవిరోధులగా జేసికొనక జాగ్రత్తగానుండవలెననియు, నీతీర్మానము హెచ్చరిం

చుచున్నది. ప్రభుత్వమువారు న్యాయముచేయదలచినచో వారికీతీర్మానము బహిరంగమైన యవకాశమిచ్చుచున్నది. అన్యాయము దలపెట్టినచో వారికీతీర్మానము "జాగ్రత్త" యని చెప్పుచున్నది. మితవాదులును, ప్రభుత్వమువారును, రీడింగుప్రభువును, పంజాబు ఖిలాఫతువిషయములలో న్యాయముచేయదలచిన యెడలను భారతదేశ స్వాతంత్ర్యమును గాపాడదలచిన యెడలను వారికీతీర్మానము మంచియవకాశమిచ్చును. వారు రాజీసభను జరుపదలచినచో జరుపవచ్చును. అయితే యాసభలో నెవరును యాచకులుగా గూర్చొనక అందరు సమానస్వాతంత్ర్య హక్కులతో కూర్చొనవలయును. ఈతీర్మానమునందు అహంకారముగాని మరియేయితర సిగ్గుపడవలసిన విషయముగానిలేదు. కాని యహంకారముపయి నిర్మింపబడిన ప్రభుత్వముపయి యీతీర్మానము 'సవాలు' జేయుచున్నది. ప్రజాభీష్టములను గమనించని ప్రభుత్వముపయి సవాలుజేయుచున్నది. ప్రతిమానవుడును స్వేచ్ఛయను గాలిని పీల్చుటకేర్పడిన యీపరిత్తితులగు వాక్స్వాతంత్ర్య, సమావేశస్వాతంత్ర్యములను నిరోధించుప్రభుత్వము నశించితీరునని నేనీసభావేదికపైనుండి బహిరంగముగా చాటుటకు ధైర్యముగలియున్నాను. అట్టిప్రభుత్వము ధైర్యస్థైర్య మనోదార్ఢ్యములుగల ౩౩ కోట్ల భారతీయులలో ప్రతిమానవుడును తనప్రాణముల దీసియిచ్చులోపలనే వారిముందిట్టి ప్రభుత్వము తనపశ్చాత్తాపము జూపవలసివచ్చును. ఈతీర్మానమునందు సాహసమును వినయమునుగూడ గలసియున్నవి. ఈతీర్మానమవుసరమనియు, మీరు రాజీసభకే పోవలయుననియు నాకుతోచినచో నేనట్లేచెప్పియుండునని పరమేశ్వరునికే తెలియును.

## మానవ హృదయములోని శాంతి.

నేనెప్పుడును శాంతినే యపేక్షింతును. కాని యేదియెట్లున్నను శాంతియే కావలెనని నేనుచెప్పను. రాతియందును గింజయందును గలశాంతి నాకక్కరలేదు. ప్రపంచక సంబంధమును శూలములకు తెరువబడియు పరమేశ్వరునిచే యే యపాయములేకుండ గాపాడబడెడు మానవ హృదయమునందుండు శాంతియే నాకు కావలెను. ఇంతకన్న నేనెక్కువ జెప్పదలచలేదు. విరమించుచున్నాను.

ఈతీర్మానమును వి. జె. పటేలుగారు బలపరచుచు, రాజప్రతినిధిగారు కలకత్తాలో నుపన్యాసమిచ్చుచున్నప్పుడు, స్వరాజ్య సాధనోపాయములు, కత్తితో పోరా

దుట్ప లేక బ్రిటీషు పార్లమెంటువారి యనుగ్రహము, అనిబలికిరి. కానివారు మూడవ యుపాయమగు శాసనతిరస్కారబాణమును గమనించలేదు. భారతదేశమీ బాణ ప్రయోగమునే సమ్మగ్ర స్వరాజ్యముసాధించుననిబలికిరి.

తదుపరి, మౌలానా అబ్దుల్ మాజిద్, సులేమాన్ నాడ్వి గార్లిరువురును మహమ్మదీయుల తరఫున తీర్మానమును బలపరచిరి. మంగళదేవిగారు స్త్రీలతరఫున బలపరచిరి.

పిమ్మట శ్రీశంకరాచార్యులవారుపన్యసించిరి. వారియుపన్యాస సారాంశము—

1. "సంవత్సరముక్రింద నాగపురములో సహాయనిరాకరణ తీర్మానమామోదించబడి నపుడు పంజాబు ఖిలాపతు స్వరాజ్య విషయములు మూడును కోరబడినవి. ఇప్పటికి సంవత్సరముగడచినను ఆమూడువిషయములను పరిష్కరించుటకు మారు ఇప్పుడు ఖిలాపత్ కాంగ్రెసు కార్యక్రమమునే నిర్మూలపరచుటకు ప్రభుత్వము గడంగినది.

బ్రిటీషు సామ్రాజ్య న్యాయశాఖాధికారాగ్రగణ్యులు తమ స్వలోపదోషగ్రస్థుల యిష్టానుసార ప్రవర్తనయే పరమేశ్వరుని చట్టములకును, గత ముగ్గురు బ్రిటీష్ చక్రవర్తుల చట్టములకును, తమ ప్రస్తుత చట్టములకుగూడ, మహోన్నతమనిప్రకటించిరి.

ఇందుకు వ్యతిరేకముగా ప్రతిమత సంబంధ, నైతిక చట్టములును సరుని చట్టములకన్న పరమేశ్వరుని చట్టములే ముఖ్యములని స్పష్టముగా దెలుపుచున్నవి. ఈసందర్భములలో కాంగ్రెసు సభనెనుకకు పోజాలక పోవుటయేగాక ప్రభుత్వ నిర్బంధ చర్యలను ధిక్కరించుటకు ప్రహ్లాదుని మార్గమునను సరించి యధర్మశాసన తిరస్కారము నుపయోగించుట దక్క వేరొక కర్తవ్యములేదు. కరాచీలో ఆలీసోదరులీదైవ శాసనముకై పోరాడగా ప్రభుత్వమువారు నరశాసనప్రాబల్యము ననుసరించి వారిని శిక్షించిరి.

## భేదాభిప్రాయము.

తీర్మానమునందు కొన్ని విషయములలో నాకు భేదాభిప్రాయముగలదు. సహాయనిరాకరణము జయముగాంచవలెననిన ప్రజలందరేకీభవించి చేయవలెను. ప్రజలందరేకగ్రీవముగా సహాయనిరాకరణ మవలంబించుచో ప్రభుత్వమొక్కసారి పూర్తిగా నిలచిపోవును. ఈతీర్మానమునందలి ప్రతియంశమును ప్రతివారు నంగీకరింపక పోవచ్చును. నేనుమట్టుకు అంటరానితనము లేదనియే నమ్ముచున్నాను. కాని కొందరి యంతరాత్మ

సహింపక పోవచ్చును. అంతమాత్రమున వారికి యుద్యమమునందు పాల్గొను నధికారము తీసివేయగూడదు. అన్ని విషయములలో మనము కోరునట్టీ విషయమున గూడ నాత్మస్వాతంత్ర్యముండవలెను. ఖద్దరువిషయములోగూడ నిదే వర్తించును. కావున యాతీర్మానమునం దొక్కొక్కభాగము పై ప్రజలయనుమతిని బడయవలెనని నాయభిప్రాయము.

ఖ్వాజా అబ్దుల్ రహిమాన్ ఘాజాగారును, సద్దార్ గుర్బక్సుసింగుగారును (ఢిల్లీ) సరోజినదేవిగారును, పార్శీల తరపున సిద్వాగారును తీర్మానమును బలపరచిరి. సవరణ నుపపాదించదలచిన హాజరత్ మోహానిగారు సమయమున రానందున, తీర్మానముపయి చర్చముగించి, ఓటుకు పెట్టిరి. ఒకరిద్దరు తప్ప తక్కిన ప్రతినిధులందరు జయ జయ ధ్వానములతో తీర్మానమునామోదించిరి.

పిమ్మట సాధారణ తీర్మానములు కొన్ని అగ్రాసనాధి పతిగారిచే నుప పాదింపబడి యామోదింపబడెను.

## తీర్మానములు

(1). సహాయ నిరాకరణ పూర్తి సిద్ధాంతము నంగీకరింప కయు, పంజాబు ఖిలాఫత్ స్వరాజ్య విషయములలో నమ్మువారు, వివిధ మతముల నైకమత్యము నకును, స్వదేశీ యుద్యమమున ఖద్దరు వస్త్రవ్యాప్తికిని కల్లు సారాయి త్రాగుడు మాన్పించుటకును అంటరాని తనమును తొలగించుటకును, నిమ్న జాత్యుద్ధరణమునకును తోడ్పడెదరని యీ సభవారు వేడుచున్నారు.

(2) మాపలా అల్లరులు నిరాకరణోద్యమమునకు సంబంధించినవి కావనియు, శాంతిసిద్ధాంతమును బోధించుటకు ప్రభుత్వమువారు కాంగ్రెసుఖిలాఫతు ప్రచారకుల నచ్చటికి పోనీయ లేదనియు పోనిచ్చినచో నల్లరులు జరిగియుండవనియు గట్టిగా నీసభవారు నమ్ముచున్నారు. అయినప్పటికి మాపలాలు ప్రాణములకును ఆస్తికిని నష్టముగలిగించుట హిందువులను బలవంతముగా నిస్లాముమతములోనికి మార్చుట మొదలగు చర్యలకు విచారించుచు, యాకూబ్ హుస్సేన్, మహాత్మగాంధి మున్నగువారి నచ్చటికి వెళ్ళనిచ్చినచో అల్లరులింత కాలమువరకును జరుగవని దలచుచున్నారు. మరియు, మాపలా ఖయిదీలవిషయములో రయిలుపెట్టెలోని "ఘాతకము"వంటి చర్యలమానుష్యకృత్యములనియు, నాగరక ప్రభుత్వమని చెప్పుకొను బ్రిటిషువారికి తగిన పనులుగావనియు నెంచుచున్నారు.

(3) ఘాజీ ముస్తఫా కెమాల్ గారి విజయములకు వారినభినందించుచు, వారి మామూలు స్వాతంత్ర్యమును, హోదాను, నిలుపుకొనుటకు వారుగావించు పోరాటమునకు హిందూదేశముయొక్క సానుభూతియు సాయమును నిశ్చయముగానుండునని యీసభ వారు దెలుపుచున్నారు.

(4) 17వ నవంబరు తారీఖున బొంబాయిలో జరిగినయల్లరుల కీసభవారు దుఃఖించుచు, అన్నిపక్షములవారియొక్కయు, అన్నిశాఖలవారియొక్కయు, వారివారి హక్కులను గాపాడుట యీసభవారి నిశ్చితాభిప్రాయమని దెలుపుచున్నారు.

పిమ్మట మోహానిగారు సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమును బహిరంగసభలో నుపపాదించుచు నిట్లుముచ్చటించిరి.

"గత సంవత్సరము నాగపురములో మహాత్మాగాంధిగారొక సంవత్సరములోపల పంజాబుఖిలాఫతు వ్యవహారములు చక్కబడి స్వరాజ్యము రాకున్నచో, సంపూర్ణ ప్రజాప్రభుత్వమును ప్రకటింతుమని వాగ్దానముజేసిరి. ఆవాగ్దానమిప్పుడు చెల్లించుకొనుటయే మనకు కావలసినది. సంవత్సరముగడచినను, స్వరాజ్యమింకను లభింపలేదు. ప్రభుత్వమువారు తమతోటిపాటు సామ్రాజ్యములో సమానహక్కులను మనకీయరు. ఆఫ్రికాలోకూడాను తెల్లవారికిని తమతోటి మతస్థులకునుమాత్రమే యిచ్చిరి. మనము క్రైస్తవులముగాని, తెల్లవారముగాని కాజాలము. ఇప్పుడు సంవత్సరము గడచుచున్నది. దేశమునందు మనయుద్యమము బాగుగా నెరవేర్చబడినది. కావున డిసెంబరు 31వ తారీఖునకు సంపూర్ణ ప్రజాప్రభుత్వమును ప్రకటింపవలెనని కోరుచున్నాను." ( ఈయన పూర్తియభిప్రాయములకు వేరొకచో ముద్రింపబడిన ముస్లింసంఘముయొక్క యధ్యక్షోపన్యాసమును చూడుడు.)

ఈతీర్మానమును బలపరచుచు నిద్దరుముగ్గురు ప్రసంగించిరి. పిమ్మట మహాత్ముడు చాల నాతురతతో నిట్లు తీర్మానమునకు వ్యతిరేకముగా మాటలాడెను,

"మిత్రులారా,

మీరింతమంది యీతీర్మానమునకింత పట్టుదలవహించుట నాకు విచారకరముగానున్నది. ఈతీర్మానమునుబట్టి మనమింకను మనబాధ్యతను గుర్తెఱింగి వర్తించుచున్నట్లు కనబడదు. వెనుక కలకత్తాయందును, పిమ్మట నాగపురమునందును

నేడింత కొంకగంటకుముందే మీరంగీకరించిన తీర్మానమునకిది విరుద్ధముగానుండును. ఈతీర్మానమును మనమంగీకరింతు మేని జ్ఞానప్రపంచము "మనవల్లు మనకే తెలియదని" యనుకొనును. మన మొదటితీర్మానమునందే ఖిలాఫత్, పంజాబ్ స్వరాజ్యవిషయ పరిష్కారములకు చక్కనిదారి చూపబడినది. ఆదారివిడిచి మనము తొందరపడకూడదు. హిందూముసల్మాను సఖ్యత మనలోనింకను శాశ్వతముకావలెను. పార్శీ, క్రిష్టియన్, పంచమజాతులింకను మనలో కలియవలెను. నాగపురమునందు దీర్ఘముగా యోచించి కాంగ్రెసుసాంప్రదాయమును సక్రమముగా నిర్ణయించినాము. అప్పుడెట్టిపరతులను గమనించలేదు. ఆ సాంప్రదాయము నవలీలగా యెప్పుడుపట్టితేయప్పుడు మార్చగూడదు. సాంప్రదాయము తరతరములకు చెల్లుబడియగుచుండవలెను. ప్రస్తుత సాంప్రదాయము మనలో వెనుకబడియున్న వారిని కలుపుకొనిరాగల వైశాల్యమును గలిగియున్నది. మీరీతీర్మానముకు చేతులెత్తుటకుపూర్వ మొక్కొక్కరు మరీమరీ యాలోచించుకొనుడు. చివరకీతీర్మానము నామోదింపకుందురని గట్టిగాహెచ్చరించుచు నేను విరమించుచున్నాను."

తీర్మానము ఓట్లకుపెట్టబడి యోడిపోయెనుగాని, పెక్కుమందిమాత్రము మోహానిగారితరఫున ఓటునిచ్చిరి.

పిమ్మట కాంగ్రెసుసంబంధమైన కార్యనిర్వాహణపు టెన్నికలుజరిగెను. నూతన సంవత్సరమునకు మోతీలాల్ నెహ్రూ, సి. రాజగోపాలాచారిగార్లను మరల కార్యదర్శులనుగా నెన్నుకొనుచు, మొదటి యిరువురు జైలులోనుండుటచే వారిస్థానే డాక్టర్ రాజన్, వి. జె. పటేలుగార్లను నెన్నుకొనటమయినది. జమన్‌లాల్ బజాజ్, ఛోటానీగార్లను కోశాధికార్లనుగా నియమించడమయినది.

అధ్యక్షులు ప్రతినిధులందరు తమతమ ప్రదేశములకేగి నేడు కాంగ్రెసులో దలపెట్టిన కార్యమును నిర్వహించు మనోనిశ్చయముతో నుండవలెనని హెచ్చరించుచు సభ, నుముగించిరి. పటేలుగారు వారిని పుష్పమాలాలంకృతులగావించి వందనములర్పించిరి. విజయరాఘవాచార్లుగారును, స్వామి శ్రద్ధానందగారును, అధ్యక్షులు, ఆహ్వానసంఘాధ్యక్షులు, స్వచ్ఛందసేవకులు మున్నగువారి యఖండప్రయత్నములకు వారినభినందించుచు వందనములర్పించిరి. పిమ్మట వందేమాతర ధ్వనులతోడను, జయజయధ్వానములతోడను మహాసభముగిసినది.

వందేమాతరమ్.

శ్రీ

# అఖిలభారత ముస్లిం మహాసభ.

అధ్యక్షుడు, హాజరత్ మోహానిగారి యుపన్యాసము.

ఉపన్యాస సారాంశము——

వీరి యుపన్యాసము మొదటినుండి చివరవరకును "జాన్యేవరి 1వ తేదీ 1922 సం॥ నాటికి హిందూదేశ సంపూర్ణ ప్రజాపరిపాలనమును "హిందూదేశ సంయుక్తరాష్ట్రములు" అను నామకరణమున ప్రకటింపవలెననియు, అట్టిస్వరాజ్యమును బడయుటకు సాధ్యమైనట్టియు, సబుబైనట్టియు నన్నివిధముల ప్రయత్నించవలయుననియు, అవుసరమగునెడల సైనికశాసన మమలునబెట్టు ప్రదేశములలో యుద్ధమునకుగూడ సన్నిద్ధులము కావలెననియు" హెచ్చరించుచుండెను.

## ఉపన్యాసము.

సోదరులారా,

నేటి యీమహాసభకు నన్నగ్రాసనాధిపతిగా నెన్నుకొనినందుకు మీకందరికి నాకృతజ్ఞతా పూర్వకవందనము లర్పించుచున్నాను. కాని యీమహాసభకుగల ప్రాముఖ్యతనుబట్టి నాకంటె చాల సమర్థులగు మౌలానా మహమ్మదాలీగారో, లేక డాక్టరు కిచ్లూగారో, లేక మౌలానా అబ్దుల్ కలాడ్ అజాంగారో యీమహాసభను జరిపియుండవలసినదని నేను నిశ్చయముగా నమ్ముచున్నాను. కాని మనదురదృష్టమున వారమనకు లభించు నవకాశము లేకపోయెను,

యావద్భారత మహమ్మదీయ సమ్మేళనమగు మనమహాసభ చాలప్రాముఖ్యమయినది. ఈసంఘమే అన్నిటికన్నను ముఖ్యమయిన భారతస్వాతంత్ర్య రహస్యమగు హిందూముసల్మాను సఖ్యతను చక్కగా గ్రహించి దానిని స్థాపింపగలిగెను. ఇకముందు మనమా ఖ్యాతిని నిలువబెట్టుకొనవలయును. అదియునుగాక యీసభామండపము పయి నన్నితెగల రాజకీయాభిప్రాయములుగల మహమ్మదీయులును ఏకముఖమున సమావేశమైరి. అందువలన యీసభాప్రాముఖ్యత యతిశయించుచున్నది.

## ముస్లింసంఘముయొక్క ముఖ్యోద్దేశములు.

మనసంఘముయొక్క లోపములను వివరించుటకు పూర్వము మనసంఘ ముఖ్యో

NATIONAL ARCHIVES OF INDIA

ద్దేశముల వివరించుటావశ్యకము. అవి యేవనగా—

(1) శాంతియుతమైనట్టియు, సబబైనట్టియు నన్నియుపాయములచేతను హిందూదేశ స్వరాజ్యమును సంపాదించుట.

(2) హిందూదేశ మహమ్మదీయులయొక్క రాజకీయ, సాంఘికమున్నగు నధికారములను రక్షించుకొని యభివృద్ధి జేసికొనుట.

(3) హిందూదేశములోని ముసల్మానులకును తదితరమతస్థులకును మైత్రి సంపాదించుట.

(4) హిందూదేశమునందుగల మహమ్మదీయులకును ప్రపంచములో తదితర దేశములందుగల మహమ్మదీయులకును సోదరభావమును నెలకొల్పి వృద్ధిచేయుట.

ఇందు మొదటి స్వరాజ్యసంపాదన విషయమగు నుద్దేశము కాంగ్రెసు మహాసభయొక్క మతము (creed) కూడ నైయున్నది. ఇందలి మూడవఅంశమగు హిందూ ముసల్మాను సఖ్యతవిషయమై కాంగ్రెసు యిదివరకే ప్రత్యేకముగా శ్రద్ధవహించినది. ఇక నాలుగవ విషయమునగూడ కాంగ్రెసు ప్రత్యేకకృషి సలిపినదనుటకు ఆమహాసభయందు ఖిలాఫతువిషయముగూర్చిన ప్రాముఖ్యతయే తార్కాణము. ఇకపోతే, రెండవవిషయము (అనగా మహమ్మదీయుల స్వవిషయము) మాత్రము మిగిలియున్నది. ఇంతకన్న నెక్కువప్రాముఖ్యమగు స్వరాజ్యసంపాదన విషయమింకను తేలకముందు మనస్వవిషయమును మనము పాటింపరాదు. మనదేశమునకు స్వరాజ్యము వచ్చినపిమ్మట మనవిషయమై మనము తీరికగా చూచుకొనవచ్చును. ప్రస్తుత మీదేశమునగల యితర దేశస్థులతో గలిసి ప్రథమమున స్వరాజ్యమును సంపాదించుటకు కృషిసలుపవలయును. మన నావరించియున్న సమస్యలింత ప్రాబల్యముగ నున్నను మనసంఘపు నిబంధనలుమాత్రమింకను చాలవెనుకబడియున్నవి. మహమ్మదీయు ప్రజాభిప్రాయము లెంతగానోతీవ్రముగ ముందు కురుకుచున్నను మన ముస్లింసంఘసభ్యులుమట్టుకు పూర్వముకన్న నొక్కయడుగైనను ముందుకు నడుచుటలేదు. స్వరాజ్యమునకు మనము చేరువైనకొలదియు మనసంఘముయొక్క బాధ్యత హెచ్చుచున్నది. ఏలననగా మన స్వజాతిహక్కులను గాపాడుకొనవలసిన తరుణమాసన్నమగుచుండును. స్వరాజ్యము వచ్చినవెంటనే మన సంఘసభ్యుల రుసుముచాల తక్కువజేసి చాలమంది మన ముసల్మాను సోదరులకు సంఘములో చేరునవకాశము మనము గలిగించవలయును. ప్రస్తుతము కాంగ్రెసునకు జరుగు రీతి ముస్లింలీగునకు గూడ ప్రతిసంవత్సరము ప్రతినిధుల నెన్నుకొనవలయును.

## ముస్లింలీగుయొక్క మతము (creed) మార్చుట.

ప్రస్తుతమన్ని విషయములకన్నను ప్రబలమైనది మన మహమ్మదీయప్రజలలో గలిగిన మార్పున కనుగుణ్యముగ మనసంఘముయొక్క సాంప్రదాయమును మార్చుట. కాంగ్రెసులో "స్వరాజ్యము" అను పదమునకు స్వభావనిర్ణయము చేయకుండ టూకీగా నుపయోగించుచుంటిమని మనకందరకు తెలిసినవిషయమే. ఖిలాఫతు, పంజాబు అన్యాయములు మనము కోరినరీతిగా పరిష్కరింపబడినచో మనము బ్రిటీషుసామ్రాజ్యమునకు లోబడిన స్వరాజ్యముతో సంతృప్తి జెందుటయును, అట్లుచేయబడకున్నచో మనము సంపూర్ణ స్వాతంత్ర్యమునకు పాటుబడుటయును, మనకాంగ్రెసుయొక్క యుపేక్షా భావమున కభిప్రాయమై యున్నది. కాని మిత్రులారా, మనమహమ్మదీయ దృక్పథము ననుసరించి మనము సంపూర్ణ స్వాతంత్ర్యమునకు పాటుబడవలెననుకొనుటతో సార్థకము లేదు. ఆసంపూర్ణ స్వారాజ్యముయొక్క స్వరూపమును గూడ మనమిప్పుడే నిర్ధారణ సేయవలెను. నాయభిప్రాయము ప్రకారము మనస్వరాజ్యము "భారతీయ ప్రజాపరిపాలనము" (Indian Repablie) గనే యుండవలెను. లేనియెడల అమెరికా దేశముమాదిరి 'హిందూదేశ సంయుక్తరాష్ట్ర పరిపాలన' (United states of India) మైనను ఉండవలయును. ఇదియునుగాక కాంగ్రెసుమతమునందు గల "శాంతియుతమైన" అనుమాటలు మనసత్వర స్వరాజ్యసిద్ధి కావశ్యకములగు సరియయిన యుపాయము లవలంబించుటకు నిరోధముగలిగించుచున్నవి. మరియు, నీశాంతిమతము మహమ్మదీయుల స్వాభావికమునకును మతమునకునుగూడ విరుద్ధమైయున్నది. కావున మన సంఘముయొక్క ప్రధానసాంప్రదాయ నిరూపణమునందుపయోగింపబడిన (legitimate) 'సక్రమమైనట్టియు, (Peaceful) శాంతియుతమైనట్టియు' (అన్నివిధములను స్వరాజ్యమును సంపాదించుట) అను పదములకుబదులు, సాధ్యమైనట్టియు, సరియైనట్టియు (Possible & Proper) అనుపదములను చేర్చవలయును. ఈవిషయమును తమకింకను విశదీకరించెద. హిందూదేశ ప్రజాప్రభుత్వమును స్థాపించుటలో మనకు రెండులాభములు గలుగునని మహమ్మదీయులెల్లరును చక్కగా గ్రహించవలయును. మొదటిలాభము హిందూదేశమున నందరితోపాటు మనమును స్వాతంత్రపౌరులమై స్వరాజ్యమున సౌఖ్యమనుభవించుట. రెండవది, మహమ్మదీయులకు మాత్రము ముఖ్యము. ప్రస్తుతమున మహమ్మదీయజాతికి బలవిద్వేరోధియైన బ్రిటిషుసామ్రాజ్య మడుగంటుకొలదిని, మహమ్మదీయ ప్రపంచము తనస్వజాత్యభివృద్ధిని గాంచుటకు సమయమును సావకాశమును లభించును.

## హిందూముసల్మాను సఖ్యత.

మహాజనులారా,

హిందూముసల్మాను సఖ్యత విషయములో ప్రస్తుతమున చాలయభివృద్ధిగల్గినను, ఈరెండు తెగలవారికింకను కొన్నికొన్ని ప్రబలమైన యపోహలును అనుమానములును గలవు. సమయముచిక్కినపుడు హిందూదేశ ముసల్మానులమగు మనము, మనయితర దేశ స్వజాతీయులను బిలచిగాని, లేక వారియంతటవారే దండెత్తివచ్చినపుడు వారికి మనము తోడ్పైగాని, యీదేశమున మహమ్మదీయరాజ్యమును స్థాపించెదమేమోయని చాలమంది హిందువులలో యిప్పటికిని యపనమ్మకముగలదు. నాకుతెలిసినంతవరకు లోకమాన్యునికి దక్క తక్కితరులందరికిని యీభయముగలదు. మహమ్మదీయులకుగూడ నిట్టియపోహ యొకటిగలదు. స్వరాజ్యము వచ్చినపిమ్మట హింధువులధిక సంఖ్యాకులగుటచే వారెక్కువ యధికారమును కాజేతురేమోయను భయము మహమ్మదీయులలో చాలమందికిగలదు. ఇవియన్నియు వట్టియపోహలే. రెండుతెగలవారును నిష్కల్మష హృదయములతో రాజీపడినచో నిట్టియపనమ్మకము లంతరించును. కాని మనకును మనకును రాజీ కుదుర్చుటకు మూడువవారెవరును లేకనే మనంతటమనము సఖ్యపడవలయును.

### ప్రస్తుత ప్రభుత్వములో మార్పులకన్న సంపూర్ణస్వాతంత్ర్యమే మేలు.

సామాన్యముగా యేకొద్దిమందికో దక్క మహమ్మదీయులందరికిని హిందువులధిక సంఖ్యాకులను భీతి తప్పకగలదు. అందువలననే ప్రస్తుతప్రభుత్వము సంస్కరింపబడినను మహమ్మదీయు లంగీకరింపజాలరు. అట్టిప్రభుత్వమున మహమ్మదీయులు రెండు అంకుశములకు లోబడియుండవలయును. బ్రిటిషుఅంకుశము హిందువులకును మహమ్మదీయులకును సమానమే. మహమ్మదీయులకుమాత్రము పైపెచ్చు అధికసంఖ్యాకులగు హిందువులకు లోబడి యుండవలసిన భయము మరియొకయంకుశము. కనుక బ్రిటిషు సంబంధమను అంకుశ మంతరించినచో, మనకు రెండవఅంకుశముమాత్రమే మిగిలియుండును. అదృష్టవశాత్తుగా యీరెండవభయము సంపూర్ణస్వాతంత్ర్య పాలనమున దానంతటయదే యంతరించునటువంటిది, మొత్తముమీద హిందూదేశములో ముసల్మానులు స్వల్పసంఖ్యాకులయినను పంజాబు, కాశ్మీరు, సింధు, అస్సాం, బెంగాలు మున్నగు ప్రదేశములందు మహమ్మదీయులసంఖ్యయే ప్రాముఖ్యముగ నున్నది. ఇదియొక దైవసంకల్పమే. ఇందువలన యితర

రాష్ట్రములలోని స్వల్పసంఖ్యాకులగు మహమ్మదీయుల హక్కులనిలుపుకొనుటకుగూడ వకాశముగలుగును. మరియు, సంపూర్ణస్వాతంత్ర్య రాజ్యమునిచ్చట స్థాపించువరకును హిందువులలో మహమ్మదీయులు తమయితరదేశ స్వమతస్థులతో కుట్రజేయుదు రేమో యను అపనమ్మకము నశింపదు. ఏమహమ్మదీయుడును తనస్వమతస్థులయినను విదేశీయులు తమపై రాజ్యముసేయుట కంగీకరింపడు. అయ్యా, నేనీవిషయము నింతగా హిందూ ముసల్మాను సిఖ్ఖతకుగాను విస్తరించి వాడను.

## మూ డ వ పా ర్టీ.

హిందువులకును మహమ్మదీయులకును మధ్య మూడవపార్టీయగు ఇంగ్లీషువారిని జోక్యము కలుగజేసికొననీయగూడదు. ఎప్పుడును యీనడుమవారివలన అపవాదులు స్పర్ధలు పెరుగుచుండును. మలబారులో మోపలాలు విషయమై యించుక యోచింపుడు. వారు తమయాస్తిని దోచుకొనిపోయి స్త్రీలను హింసించి మతమును పాడుచేయుదురని హిందువులు కొట్టుకొనుచుందురు. మోపలాలు తాము తమ మతరక్షణార్థమై తమ యిండ్లువాకిండ్లు విడనాడి యడవులపాలయి కష్టములగుడుచుచుండ, తమయిరుగుపొరుగుననున్న హిందువులు తమకేమియు సాయముచేయకపోగా, తమకు వ్యతిరేకముగా యింగ్లీషువారిని పురిగొలుపుచుందురని మోపలాలు కొట్టుకొనుచుందురు. ఇందుమూలమున బ్రిటిషువారి సైనికులుగాని పోలీసువారుగాని వారినిపట్టుకొనుటకు వచ్చినయెడల నచ్చటి హిందువులే వారిని రప్పించిరని మోపలాలు భ్రమపడి యాగ్రహావేశులగుచుందురు. ఇరువురికష్టములును విషాదనీయములేకాని యీనడుమవారగు ఇంగ్లీషువారివల్లన యీ అగుచాట్లన్నియు వాటిల్లినవి. మలబారులోనే కొన్నిప్రాంతములయందు దిరుతెగలవారును చాలసఖ్యతతోనుందురు. వారొండొరుల కష్టసుఖముల కనిపెట్టుచుందురు. కావున నేను చెప్పునదేమనగా యీమధ్యవచ్చిన యింగ్లీషువారిదాడి మనపైలేకున్నచో మనము మనము సుఖముగానుండగలము. కావుననే నేనుచెప్పినప్రకారము మనకు సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెను. అందుకై మనసంఘముయొక్క సాంప్రదాయమును నేనుపైనుదహరించిన ప్రకారము మార్పుజేసి మనమెల్లగము కృషిచేయవలయును. ఈమార్పువలన మన యుద్యమమునకెక్కువ విశ్వాసములేనివారు సయితము జేరునవకాశముండదు.

## దౌర్జన్యరాహిత్యము పనికిరాదు.

మహాజనులారా,

ఒకప్రభుత్వమును మార్చి మరియొక ప్రభుత్వమును స్థాపించుటకు రెండేమార్గ

ములు గలవు. అందు మొదటిది యుద్ధముజేసి జయముగాంచి రాజ్యమును వశపరుచుకొనుట. రెండవది.—అమలులోనున్న ప్రభుత్వమునకు పోటీగా మరియొక ప్రభుత్వమును నెలకొల్పి, యాప్రభుత్వమును క్రమముగా బలపరచి కొంతకాలమునకు పాతప్రభుత్వపు స్థానము నాక్రమించుకొనుట. ఇందుకుగాను, మనపాఠశాలలు, మనకచ్చేరులు, మన కోర్టులు, మన పోలీసులు, మన సేన, మొదలయినవి స్థాపింపవలయును. ఈమహాకార్యమును నిర్వహించుటకు దౌర్జన్యరాహిత్యముపయోగించునా యను విషయమాలోచించుడు. కరాచీలో మహమ్మదీయ సోదరులను నిర్బంధించినదాది నేటివరకును ప్రభుత్వమువారు తీవ్రమైన నిర్బంధముల సలుపుచున్నారు. సైనికదళములను చాలించుకొనవలెనని హెచ్చరించినందులకై అలీసోదరులు శిక్షించబడిరి. ఏపనికి వారు శిక్షింపబడిరో ఆ పనినే దేశమంతట ఆసేతు హిమాచలమువరకును వేనోళ్ల చాటిరి. అంతట ప్రభుత్వము వారావిషయమున ముడుచుకొని యూరకున్నారు. లేనియెడల సైనికదళము లీసరికి ఖాలియుండెడివే. అంతట ప్రభుత్వమువారు కొంతకాలము గడచిన పిమ్మట స్వచ్ఛందసేవకాదళములు చట్టవిరుద్ధమని ప్రకటించిరి. వెంటనే వెలుతురుకై దీపము చుట్టుచుట్టుకొని తమ ప్రాణముల నాహుతి కర్పించు కీటకములవలె మన అసహాయవాదులును, శాసన తిరస్కార సంఘములును వందలువేలు ప్రభుత్వశాసనమును ధిక్కరించి జైలుకు పోవుచున్నారు. వారిత్యాగము వర్ణనాతీతము. ఇంతవరకును దేశమునందు దౌర్జన్యరాహిత్యము కొనసాగుచునేయున్నది. కాని యిది యెంతవరకు నిలువబడునో యోచింపుడు. రేపు వలంటీరుల నూరక ఖైదులో పెట్టుటయేగాక, సైనిక శాసనములను జెట్టి ఫిరంగులతోను మరఫిరంగుల పెట పెట కాల్చివేయుదురు. అప్పుడు మనము వందలపై పారిపోయి యెచ్చటనైనను తలదాచుకొనవలయును. లేదా విరోధిని చంపి మనము చావవలయును. మూడవది మనము ఫిరంగీ యెదుట మొద్దులవలె నిలబడి యాహుతి యగుటయే. ఇట్లు అనౌసరముగ, మరణమును స్వీకరించుట యెవరి సాంప్రదాయమునకును సరిపడదు. మహమ్మదీయులకు బొత్తుగా సరిపడదు. అట్లెవ్వరునవర్తింపనుగూడజాలరు. చివరకు మహాత్మ గాంధిగారును వారి యేకొద్దిమంది యనుచరులోదక్క యింకెవ్వరును మిగలరు. సైనికశాసనమునకు ప్రతీకారము మన కొరానులో చెప్పబడిన ప్రకారము, "కనబడిన విరోధిని కనబడినట్లు చంపుటే" (guerilla warfare) కావున మన ముస్లిం సంఘమును సహాయనిరాకరణోద్యమమునుండి తొలగించనైన తొలగించవలె; లేదా అసహాయోద్యమమునందు "శాంతియుతమైన" అను నిబం

ధనను తీసివేసి మనము చేయదలచిన పనుల కవకాశము గలిగించవలయును. ప్రభుత్వమువారు బంధిఖానా శిక్ష నుపయోగించునంతవరకును మన యుద్యమము శాంతియుతమై యుండవచ్చును. ఆపైసంగతి మనము చెప్పజాలము. ఈరీతియుటకును ఫిరంగిలు కాల్చుటకును ప్రభుత్వము తలపడినప్పుడు మనము శాంతముగానుండుట దుర్భరమగును. హిందువులెల్లరు దౌర్జన్యరహితముగా వర్తింప మహమ్మదీయులుమాత్ర మట్లేల యుండగాదని కొందరు ప్రశ్నింపవచ్చును. దానికి జవాబు హిందూదేశ దాస్య విముక్తి సలుపుట హిందువులకట్టి విధ్యుక్తధర్మమో మహమ్మదీయులకుగూడ నట్టి విధియేయని చెప్పవలయును. రాజకీయ పట్టుదల యొకటేగాక మహమ్మదీయులకు ఖిలాఫతు విషయమువలన మతవిషయమైన పట్టుదలగూడ గలదు. ఈసందర్భమున తుర్కీ విజయముల గురించి యొక్కమాట చెప్పెద.—

## తు ర్కీ వి జ య ము లు.

ఘాజీ ముస్తఫా కేమల్ పాషాగారి విజయములనుబట్టియు, టర్కీ ఫ్రెంచివారికీమధ్య జరిగిన యొడంబడికనలనుబట్టియు, నెప్పటికైనను 'స్మిర్నా' నుండి గ్రీకులు విడిచిపోవుట, "త్రేస్" మరల టర్కీవారి స్వాధీనమగుటయు జరుగు నవకాశము గలదని తోచవచ్చును. అందువలన ప్రాచ్య దేశములలోని మహమ్మదీయుల యశాంతి తగ్గవచ్చునని కొందరనుకొనవచ్చును. కాని, "పేలెస్టైన్ మొదలుగాగల జాజిరటుల్ అరబ్" అను ప్రదేశములు మహమ్మదీయులు కానివారి యధీనమునుండి తొలగించబడువరకును, ఖిలాఫతు ముసల్మానుయొక్క రాజకీయ సైనిక సంబంధమైన సంపూర్ణహక్కులు ముసల్మానులకు తిరిగి లభించువరకును హిందూదేశ మహమ్మదీయులలోని యశాంతి తగ్గజాలదని నేను గట్టిగా హెచ్చరించుచున్నాను.

## ము స్లిం హ క్కు లు.

ఖిలాఫతు విషయములో ముసల్మానులు కోరునది యేమనగా :—

(1) ఇదివరకే లాయడ్ జార్జిగారు వాగ్దానమిచ్చినరీతి "త్రేస్" స్మిర్నా నగరసహితమైన స్మిర్నా ప్రదేశము పూర్తిగా తుర్కీ యాజమాన్యముక్రింద నుండవలెను.

(2) కాన్‌స్టాంటినోపుల్, మార్మొరా డార్డనెల్లిస్ యొక్క సముద్రతీరము మొదలగు చోటులందు తుర్కీ దేశస్థులుకాక అన్యదేశీయులగువారి యధికారమునంతయు దొలగించవలెను.

(3) కాళీఫా పైవిధించబడిన నావిక సైనిక నిబంధనలన్నియు తీసివేయబడవలెను. లేనియెడల ఆయన యధికారమును సరిగా చెలాయించుటకు వీలుండదు.

(4) జజిరుటుల్ ఆరబ్ (హెడజ్, పాలెస్టైన్, మెసపొటేమియా) ప్రదేశముల యందు ముసల్మానులు కానివారి పలుకుబడి తొలగించబడి, యచ్చట బ్రిటిషు వారి యాజమాన్య ముండగూడదు. ఇదియే మన మత గురువగు ప్రాఫెట్ గారు మరణ కాలమునందిచ్చిన శాజ్ఞ.

ఈవిషయములిట్లు పరిష్కరింపబడిన పిదప, అరబ్బులు టర్కీ సుల్తాన్ గారిని కాలిఫాగా నంగీకరింతురా లేక మక్కా షరీఫ్‌ను అంగీకరింతురా యను విషయమును, హెడజ్, మెసపొటేమియా, పాలస్తైనగయిరా ప్రదేశములయందు అరబ్బులకు సంపూర్ణ స్వాతంత్ర్యముండవలయునా లేక, వారు టర్కీ సుల్తానుగారి యాజమాన్యముక్రింద నుండవలెనా అను విషయమును, ముసల్మానులే నిర్ధారణజేసికొనవలయును. ఈవిషయములలో నన్యులకేమియు జోక్యముండరాదు.

ప్రస్తుతవిషయములో కాంగ్రెసునకు మన ముస్లిం సంఘమునకును కొన్ని కొన్ని యేర్పాట్లు జరుగవలయును. ఖిలాఫతు వ్యవహారములో మనము కోరు సాధారణవిషయములు పరిష్కారము గాకముందు హిందువులు స్వరాజ్య విషయములో ప్రభుత్వాతో నెట్టి రాజీకిని యంగీకరింపరాదు. ముసల్మానులు తమ ఖిలాఫతు వ్యవహారము చక్కబడినను, హిందూదేశమునకు స్వరాజ్యము వచ్చునంతవరకు హిందువులతో పాటు నిలువబడి యుండవలెను. ఈవిధమున హిందూ ముసల్మానులు కట్టుదిట్టము లేర్పరుచుకొనవలయును. ఈయిరుతెగలవారికిని విరోధుల నేకులు కలహములు గలిగించ చూచుచుందురు. ఏవో కొన్ని యాశలనుబట్టి మహమ్మదీయులను, మరికొన్ని సంస్కరణముల నిత్తుమని మోసగించి హిందువులను వలలో వేసికొనుటకు ప్రయత్నింతురు. మనము వారి మాయలలోపడి పోవగాదు. హిందూదేశమున సంపూర్ణ స్వాతంత్ర్య పరిపాలనమును స్థాపించుట యత్యంతావశ్యకము. వెంటనే హిందువులును మహమ్మదీయులును కూడబలుకుకొని మహాత్మాగాంధిగారిచే సంపూర్ణ స్వాతంత్ర్యమును ప్రకటింపజేయవలెను. అప్పుడు మధ్య కుయుక్తులుబన్ను ఏతంత్రగాండ్ర యాటలు సాగనేరవు. ఈ స్వాతంత్ర్య ప్రకటనకు 1922 1 వ జాన్యేవరి యేసు దినము. ఆదినముపై దేశమెల్లయు నాశబెట్టుకొని యున్నది. ప్రజల కిదివరకు మనము సంవత్సరములో స్వరాజ్య

NATIONAL ARCHIVES OF INDIA

ము వచ్చునని జెప్పుచుంటిమి. ఆసంవత్సరము జాన్యేవరి 1 వ తారీఖుకు వెళ్ళిపోవును. కావున ఆరోజున స్వాతంత్ర్యమును ప్రకటించితిమేని మన మాటను మనము నిలుపుకొని దేవుని దృష్టియందును మనుష్యుని దృష్టియందును దిగ్విజయము పొందినవారమగుదుము."

ఆగాసభాధిపతి ప్రారంభోపన్యాసము ముగిసిన తదుపరి విషయ నిర్ధారణ సభ గలసి సభలో చర్చించు విషయములను నిర్ధారణచేసిరి.

తీర్మానములు :—

(1) ముస్లిం మహాసభయొక్క యుపసంఘములు ప్రతిరాష్ట్రమునందును జిల్లాయం దును స్థాపించబడవలయును.

(2) ముస్తుఫాకేమాల్ పాషాగారు బడసిన విజయములకు వారి నభినందించుచు వారికి దీర్ఘాయువునకును, దిగ్విజయమునకును పరమేశ్వరుని ప్రార్థించుచు న్నారు.

(3) అంగోరా ద్రవ్యనిధికి ముసల్మానులెల్లరు చందాలను విరివిగా నిచ్చెదరని ప్రార్థిం చుచున్నారు.

మోపలాల అల్లరులు :—

(4) మాపలాల విషయములో ప్రభుత్వ ప్రకటలన్నియు నిజముగావని యీసభవా రభిప్రాయపడుచున్నారు. మలబారులో ప్రభుత్వము వారి విపరీత చర్యలకు కును, సైనికశాసనమునకును, రైలు పెట్టెలోని మాపలాల మరణము మున్నగు విషయములయెడను ఈసభవారు తమతీవ్రమైన ఆగ్రహమును జూపించుచున్నా రు. మలబారు నిజస్థితి నెరుంగుటకు కీసభవారు, గా॥ జి. యం. భూర్జిగారు, గా॥ రజాలిగారు, అబ్బాస్‌థియాబ్జీగారు, కెడ్వాగారును సభ్యులనొక సం ఘముగా నియమించుచున్నారు. మాపలాలు తమ మతమునకై జూపిన త్యా గము ధైర్యస్థైర్యములకు వారినీసభవారభినందించుచు, తమ సహోదరులగు హిందువులయెడ వారవలంబించిన దౌర్జన్యమునకై యీసభవారు చింతిలుచు న్నారు.

ఈతీర్మానముపై చాలమంది యుపన్యసించిరి. అబ్బాస్‌థియాబ్జీగారు మాట్లా డుచు, మాపలాల రైలు మరణము జరిగినదని తెలియగనే మలబారు ఉద్యోగస్థులను నౌ కరీనుండి తరిమివేయవలసినది. ఇట్టిపని ఇంగ్లాండులో జరిగినయెడల యేమంత్రియును 24 గంటలుగూడ నధికారములో నుండడు.

ప.రా :— ఈపైనాలుగు తీర్మానములును మహాసభలో సులభముగా నామో దింపబడినవి.

## సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము.

"సాధ్యమైనన్ని యుక్తమార్గములచేతను హిందూదేశ సంపూర్ణ స్వాతంత్ర్యమును సాధించుటయే ముస్లిం మహాసభయొక్క ముఖ్యోద్దేశము." అను తీర్మానము విషయనిర్ధారణ సభలో అజాద్ సోభాని గారిచే నుపపాదింపబడి చాలతీవ్రముగా చర్చింపబడెను. హకీం అజ్మల్ ఖానుగారీ తీర్మానమునకు వ్యతిరేకముగా నుపన్యసించిరి. ఈ మార్పు కాంగ్రెసునకును ముస్లింలీగునకు సంబంధమును చెడగొట్టి హిందూ ముసల్మానుల సఖ్యతకు భంగము గలిగించునని వారి ముఖ్యవాదము. దీనికి జవాబు సోభానిగారు సంపూర్ణ స్వాతంత్ర్యావశ్యకతను గురించి చాల గంభీరముగ నుపన్యసించిరి. గాంధిగారీ తీర్మానమునకు వ్యతిరేకమును గనపరచిరి. ఈతీర్మానమును ఓటుకు పెట్టగా 36 గురు వ్యతిరేకులును, 24 గురు అనుకూలురును తేలిరి. కావున తీర్మానము వీడిపోయినది. మిగిలిన తీర్మానములన్నియు సభలో నామోదింపబడి సభ జయప్రదముగా ముగిసెను.

వందేమాతరం.

## ఖి లా ఫ త్ స భ.

---

ఈసభగూడ అజ్మల్ ఖానుగారి యధ్యక్షతక్రింద ఖిలాఫత్ నగరమున జరిగెను. మహాసభకు పూర్వము విషయనిర్ధారణసభలో హజరత్ మోహానీగారి సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమామోదింపబడెను. కాని మహాసభలో నధ్యక్షులీ తీర్మానము ఖిలాఫత్ సభయొక్క సాంప్రదాయమునకు విరుద్ధమైనదని త్రోసివేసిరి. అంతట మహమ్మదీయులలో రెండుకక్షులేర్పడెను. మోహానిగారు చాల పట్టుబట్టిరి. కాని మహమ్మదు అన్సారీ మున్నగువారి సాయమున సభచక్కగా జరిగెను. కాంగ్రెసు తీర్మానముల ననుసరించిన కొన్ని తీర్మానములు గావింపబడి సభముగిసెను. సభికులు శోకమందే మోహానిగారు తమ తీర్మానము నామోదించి వెడలిపొండని ప్రార్థించెను. సభికులుత్సాహముతో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమునకు తమ సమ్మతిని జూపి వెడలిపోయిరి. దీనినిబట్టి మహమ్మదీయుల స్వాతంత్ర్యదీక్ష యమోఘమనిమాత్రము స్పష్టమగుచున్నది.

## స్త్రీ మ హా స భ.

---

ఈసభ అలీసోదరుల తల్లిగారి యధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగెను. 3000 మంది స్త్రీలు వివిధప్రాంతములనుండి వచ్చిరి. ఆసభలో స్త్రీలు స్వచ్ఛంద సేవకులుగా చేరవలెనని ప్రోత్సాహింపబడిరి. తదితర మామూలు తీర్మానములను గావించి సభ జయప్రదముగా ముగిసెను.

## విద్యార్థి మహాసభ.

ఈసభకు శ్రీమతి సరోజినీదేవిగా రధ్యక్షతవహించి గంభీరోపన్యాస మొసగిరి. "త్యాగముచేయుడు త్యాగముచేయుడు — జాతీయ శాంతిసైన్యములో జేరుడు — భారతమాతృదాస్యబంధముల తెంచివేసిరను ఖ్యాతిని శాశ్వతము జేసికొనుడు" అని ఆమె యుపన్యాసము హెచ్చరించుచున్నది. ఆమె యుపన్యాసమునకు పూర్వము సి. యఫ్. ఆండ్రూస్ గారుపన్యసించుచు విద్యార్థుల విషయములో తనకింకను నిశ్చితాభిప్రాయమేదియు స్థిరపడలేదని చెప్పిరి.

తీర్మానములు :—

కాంగ్రెసు నాజ్ఞననుసరించి 18 యేండ్లపై విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలు విడువవలెననియు, 18 యేండ్లకులోనివారుగూడ స్వచ్ఛంద సేవకులుగా నుండనీయవలెననియు, అందరు వడుకుట నేయుట నేర్చుకొని ఖద్దరు వస్త్రములే ధరించవలెననియు తీర్మానములుగావించి, తమసభకు మొట్టమొదటి యధ్యక్షులగు లాలాలజపతిరాయ్ గారి నభినందించిరి. తమ సభకు యింగ్లీషు పేరు మార్చి హిందీ పేరుపెట్టి, 21 మంది సభ్యులు గల పెద్ద కార్యనిర్వాహకవర్గమును నెలకొల్పిరి. పిమ్మట ఆలీఘరు విద్యార్థియుపపాదించిన సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానముపై తీవ్రచర్చజరిగి, 63 వ్యతిరేకులుగను. 52 అనుకూలురుగను ఓట్లనిచ్చి తీర్మానము నోడించిరి. పిమ్మట జయజయధ్వానములతో సభ ముగిసెను.

## యావద్భారత సంఘసంస్కరణ సభ.

ఈసభ కె. నటరాజన్ గారి యధ్యక్షతక్రింద జరిగెను. అస్పృశ్యతను తీవ్రముగా ఖండించిరి. వర్ణవిభేదములు, మద్యపానము నిరసించబడినవి. స్త్రీవిద్యను ప్రోత్సాహపరచవలెననిరి. మలబారు దుస్థితికి సానుభూతి చూపబడెను. ప్రతికుటుంబమును సాంఘిక సేవకొక్కరిని సమర్పింపవలెననిరి.

## కాంగ్రెసునగరమున వివిధదేశీయుల యుత్సాహము.

కాంగ్రెసు నగరములో ప్రతిరోజును తెల్లవారుజామున నే ప్రతిరాష్ట్రమువారును లేచి, మేళతాళములతో మేలుకొలుపులును, గాంధి కీర్తనలును, వందేమాతర గానము

చేయుచు మిక్కిలి కోలాహలమున 'ఖాదీనగరవీధుల నూరేగుచుండిరి. దారిలో నొక రాష్ట్రమువారింకొక రాష్ట్రమువారిని కలుసుకొని, యొకరికీర్తనల నొకరికి వినిపించుకొనుచు, నందరుకలిసి జయజయధ్వానములగావించుచు, వెడలుచుండెడివారు. అన్నిరాష్ట్రములవారును ముందుమహాత్ముని మందిరసమీపమున కొంతసేపు నిలచి గానముచేసి తదుపరి సాగిపోవుచుండిరి. ఈరీతిగా హిందూదేశ వివిధ రాష్ట్రీయు లొకరియుత్సాహము నొకరికి దెలుపుకొనుచుండిరి. అందరిలోను గుజరాత్ స్త్రీసంఘములు గడురమ్యముగా నృత్యగానముల గావించి ప్రజలనానందపరచిరి. ఆంధ్ర, వంగ, పంజాబు దేశముల వారు మిక్కిలి యుత్సాహమును వెలిబుచ్చిరి.

మహాసభానంతరము మహాత్ముడు ప్రతిరాష్ట్రమువారిని వేరువేరసందర్శించి వారి వారి ప్రశ్నలన్నిటికి సరియైన ప్రత్యుత్తరములిచ్చి, యందరిశంకలను దీర్చెను. సభలో స్వాతంత్ర్య ప్రకటనచేయలేదని నిరుత్సాహపడిన వారిని చక్కగా సమాధానపరచెను.

అంతట క్రమక్రమముగా నాయకులును, ప్రతినిధులును ఖాదీనగరమును వీడసాగిరి. మహాజనులలో కొంతమంది అహమ్మదాబాదునుండి ఢిల్లీ, పంజాబు ప్రాంతములు చూచుటకై వెడలి అన్యదేశీయులలో చాలమంది బొంబాయిదారిలోనున్న నడియాడ్, బరోడా, సూరట్, బార్డోలీతాలూకాలను సందర్శించుచు వచ్చిరి. బొంబాయిదాటి పూనా, పండరాపూర్ మున్నగు ప్రదేశములను జూచుకొనుచు ఎవరిప్రదేశములకు వారు వెడలి, ప్రస్తుతము కాంగ్రెసు విధానమును కొనసాగించుచు, శాంతియుద్ధమున మునిగి యున్నారు. అహమ్మదాబాదు మహాసభా సంకల్పము శీఘ్రమే నెరవేరును గాత!! ఓం. ఓం. ఓం.

వందేమాతరం.



NATIONAL ARCHIVES OF INDIA

## కాశీలో ఆర్యవైశ్య సత్రము.

కాశీకి యాత్రపరులైవచ్చు ఆర్యవైశ్యులకు యాత్ర పూర్తి యగువరకు స్థలవసతులు చేయబడినవి. ఇదిగాక కోరినవారికి ఇచ్చట తయారుకాబడు అన్నిరకముల పట్టుతాప్తాలు, జరీ బూటా రెవికెలు, ధావళీలు, రుద్రాక్షమాలలు, స్ఫటికమాలలు, స్ఫటికలింగములు నర్మదా బాణములు, కాలభయిరవ ధారములు, నేపాళదేశపు శ్రేష్ఠమైన కస్తూరి, పంజాబుదేశపు ఇంగువ, చిత్రవిచిత్రమైన ఇత్తడి ఇతరమైన బొమ్మసామానులు పంపబడును.

అడ్రస్—

కన్యకాపరమేశ్వరీ ఆర్యవైశ్య అన్నదాన సమాజం,<br>
క్షేమేశ్వరఘట్టం,<br>
(కాశి) బనారస్ శిటీ.



## ఆర్యవైశ్య ముద్రాక్షరశాల, గుంటూరు.

మా ముద్రాక్షరశాలయందు హుండీపుస్తకములు, ప్రాంసరీ నోట్లు, రశీదుపుస్తకములు, లెటరు హెడ్డు కవర్లు, కార్డులు, పలువిధములైన రంగులలో బహుఅందముగా ఇంగ్లీషు, తెలుగు అరవభాషలలో సరసమైన ధరలకు వెంటనే అచ్చువేసి ఇవ్వబడును. అనేకవిధములైన రబ్బరుస్టాంపులు తయారుచేసి యివ్వబడును. మఱియు శుభలేఖ కమలములు అనేకవిధములు పెక్కు రంగులలో అందముగా వేయబడును.

# స్వరాజ్యసోపానపంక్తి ప్రచురములు.

ఇవి యీస్వరాజ్య సంవత్సరమునందు సుమారు మాసమున కొకటిచొప్పున వెలువడుచుండును. ఇప్పటికి 6 గ్రంథములు వెలువడినవి. ఈగ్రంథములను ప్రతిమాసము తెప్పించుకొను వారికి చాల పోస్టుఖర్చులు తగులునని సంవత్సరచందాగా రు 5—0—0 నియమించినాము. ఈడబ్బు ముందు కట్టినవారికి వి. పి. ఖర్చులతో పనిలేకుండా ప్రతినెలకు 1 పుస్తకము పంపబడును. ఎప్పుడుచేరినను వెనుకటి గ్రంథములుగూడ పంపబడును. చందా ముందే చెల్లించవలయును. పోషకులుగా నుండగోరువారికి చందా రు 10—0—0 లు వారికి మంచిగ్లేజు పుస్తకములు పంపబడి వారినామములు ప్రతిపొత్తమునందును పేర్కొనబడును. మాగ్రంథపంక్తి యాంధ్రమహాశయుల యాదరణ కెదురుచూచుచున్నది.

ఇట్లు విన్నవించు,
గ్రంథకర్త.

---

## మా గ్రంథములు

1. గాంధిమహోదయం 0—8—0
2. గాంధివిజయము 0—12—0
3. పాంచాలపరాభవము (ప్రభుత్వ కైంకర్యము)
4. గుంటూరిగొప్ప 0—8—0
5. కలియుగ ప్రహ్లాద 0—10—0
6. స్వరాజ్యమహాసభ (అహమ్మదాబాద్ కాంగ్రెస్) 0—4—0
7. సంస్కారిణి
8. సత్యాగ్రహవిజయము
9. స్వరాజ్యసాధన
10. స్వాతంత్ర్యదీపిక (నవల)

(7–10) త్వరలో వెలువడును

వ.రా.—మాగ్రంథములన్నియు నొక్కసారి తెప్పించుకొనువారికి పోస్టేజియుచితము.

స్వరాజ్యసోపాన నిలయం,
గాంధిపేట, గుంటూరు.

NATIONAL ARCHIVES OF INDIA